జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 28 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పుర్నిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# టెక్నాలజీ ద్వారా జీరో క్రైం

- రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం
- దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్
- అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం
- సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించాం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశాం
- టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించాం



**అమరావతి**

ఐటీలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ అని వెల్లడించారు. అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. శుక్రవారం గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. జిందాల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండింగ్ - మిగతా3లో



## గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

- ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో
- వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారు
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి
- ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూట కట్టుకుంది
- అందుకే బాబు మెడలు వంచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- అశేష ప్రజాదరణ ఉన్న వైఎస్ జగన్‌పై సర్కార్ ఎన్ని కుట్రలు చేసినా ప్రయోజనం ఉండదు

**అనంతపురం**

అబద్దాలను ప్రచారం చేయడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. శింగనమల నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం - మిగతా3లో



## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి

- పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నది
- ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక



## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు

- కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది
- దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయింది


## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

- గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపింది
- వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం
- విద్యుత్ చార్జీలపై మంత్రి గొట్టిపాటి క్లారిటీ



**విశాఖపట్నం**

కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై తొమ్మిది సార్లు విద్యుత్ భారాలు మోపిందని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లోపు వీలైనంత వరకు విద్యుత్ చార్జీలు తగ్గించాలనే ప్రయత్నం చేస్తున్నామని - మిగతా3లో



## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా
- ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణం
- "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది
- కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది

## బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

మిషన్ వాత్సల్య–పీఎం బాల సంరక్షణ యోజన–పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేత

ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి.

సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడి

**తూర్పుగోదావరి**

కొవిడ్ సమయంలో తల్లిదండ్రుల్ని కోల్పోయిన తూర్పుగోదావరి జిల్లా వాసికి కేంద్రం ఆర్థిక సాయం చేసింది. కొవ్వూరు మండలం దొమ్మేరుకు చెందిన సుమామణికి రూ.10 లక్షల చెక్కును ఏపీ భాజపా అధ్యక్షురాలు పురేందేశ్వరి అందజేశారు. మిషన్ వాత్సల్య–పీఎం బాల సంరక్షణ యోజన–పీఎం కేర్ కింద ఈ చెక్కును అందజేసిట్లు ఆమె తెలిపారు. ఈ విధంగా కేంద్రం ఆర్థిక సాయం చేయడం దేశంలోనే తొలిసారి. మరో రూ.10 లక్షల వడ్డీ డబ్బులు - మిగతా3లో





## రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్..

- క్షమాపణ చెప్పాల్సిందే..
- 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు
- బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్

## జన్మతః పౌరసత్వం వివాదం: ట్రంప్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- ట్రంప్ పౌరసత్వ ఆంక్షలపై సుప్రీంకోర్టులో ప్రభుత్వానికి తాత్కాలిక ఊరట
- దిగువ కోర్టులు విధించిన దేశవ్యాప్త స్టేలను తోసిపుచ్చిన అత్యున్నత న్యాయస్థానం
- కింది కోర్టులు తమ అధికార పరిధిని దాటి వ్యవహరించాయని 6-3 మెజారిటీతో తీర్పు
- ట్రంప్ విధానం రాజ్యాంగబద్ధతపై ఎలాంటి నిర్ణయం తీసుకోని కోర్టు



## ఇజ్రాయెల్‌తో ఉద్రిక్తతలు.. గగనతలం మూసివేతను పొడిగించిన ఇరాన్

- ఇరాన్ గగనతలం పునఃప్రారంభం మరోసారి వాయిదా
- శనివారం మధ్యాహ్నం వరకు విమానాల రాకపోకలు నిలిపివేత
- ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి
- ఇజ్రాయెల్‌తో 12 రోజుల ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం




# కొత్త ప్లాన్‌లతో జగన్ వ్యూహాలు

- రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో
- తనను జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతుందని భావిస్తున్నారు
- అందుకోసమే ఐదు వారాల పాటు ఉద్యమ కార్యాచరణను ప్లాన్ చేశారు
- నేతలను నియోజకవర్గాలలో యాక్టివ్ చేయడానికి సిద్ధం చేస్తున్నారు
- ఇకపై తన పర్యటనలపై కూడా ఆంక్షలు ఖచ్చితంగా ఉంటాయని భావించిన జగన్ నియోజకవర్గాల్లోనే జనం వద్దకు నేతలను పంపి వారిని నాలుగేళ్ల ముందే ఎన్నికలకు సిద్ధం చేయాలని రెడీ అవుతున్నారు



**విజయవాడ**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మానసికంగా సిద్ధమయినట్లు కనిపిస్తుంది. తనను జైలుకు పంపడానికి కూటమి ప్రభుత్వం రెడీ అవుతుందని భావిస్తున్నారు. అందుకోసమే ఐదు వారాల పాటు ఉద్యమ కార్యాచరణను ప్లాన్ చేశారు. నేతలను నియోజకవర్గాలలో యాక్టివ్ చేయడానికి సిద్ధం చేస్తున్నారు. ఇకపై తన పర్యటనలపై కూడా ఆంక్షలు ఖచ్చితంగా ఉంటాయని భావించిన జగన్ నియోజకవర్గాల్లోనే జనం వద్దకు నేతలను పంపి వారిని నాలుగేళ్ల ముందే ఎన్నికలకు సిద్ధం చేయాలని రెడీ అవుతున్నారు. అయితే నాలుగేళ్ల ముందు నుంచి నేతలు ఏ మేరకు గ్రౌండ్ లెవెల్ లోకి కాలు మోపుతారన్నది మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. జగన్ వస్తే తప్ప నేతలు కదలని పరిస్థితులున్నాయి.ఒకవైపు మద్యం కేసు, మరొక వైపు సింగయ్య మృతి కేసు ఇలా వరస కేసులు జగన్ ను చుట్టుముట్టేలా కనపడుతున్నాయి. మద్యం కేసులో ఇప్పటికే తొమ్మిది మందిని అరెస్ట్ చేసిన స్పెషల్ ఇన్విస్టిగేషన్ - మిగతా3లో

# కరాచీ టూ ఇండియా...వయా దుబాయ్



**ముంబై :** పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఎన్ని ఆంక్షలు ఉన్నప్పటికీ.. పాక్‌తో కొంతమంది దొంగతనంగా వ్యాపారం సాగిస్తున్నారు. తాజాగా నవీ ముంబైలోని పోర్టులో ఓ భారీ షిప్ వచ్చింది. అందులో ఏకంగా 39 భారీ కంటైనర్లు పాకిస్థాన్‌కు చెందినవిగా అధికారులు గుర్తించారు. పూర్తి వివరాలు చూస్తే.. అక్రమ వ్యాపారం నియంత్రణలో భాగంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ నవీ ముంబైలోని నవా షెవా ఓడరేవులో పాకిస్తాన్ నుండి వచ్చిన వస్తువులతో నిండిన 39 కంటైనర్లను స్వాధీనం చేసుకుంది. 1,115 మెట్రిక్ టన్నులు ఉన్న ఈ కంటైనర్లు సుమారు రూ. 9 కోట్ల విలువైనవిగా అధికారులు అంచనా వేశారు. పాకిస్తాన్ నుండి దిగుమతి చేసుకుంటున్న నిషేధిత వస్తువులను థర్డ్ పార్టీ కంట్రీస్ నుంచి ఇండియాలోకి దిగుమతి చేసుకునే ప్రయత్నం జరిగింది. ప్రధానంగా దుబాయ్, యూఏఈ ద్వారా అడ్డుకునేందుకు "ఆపరేషన్ డీప్ మానిఫెస్ట్" అనే కోడ్‌నేమ్‌తో కూడిన ఈ హై-స్టేక్స్ ఆపరేషన్ ప్రారంభించారు అధికారులు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే ఈ కంటైనర్లు పట్టుబడ్డాయి.ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారిక ప్రకటన ప్రకారం.. స్వాధీనం చేసుకున్న వస్తువులు భారతదేశ దిగుమతి విధానాన్ని స్పష్టంగా ఉల్లంఘించాయి, ఇది పాకిస్తాన్ మూలాల ఉత్పత్తులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం, రవాణా చేయడాన్ని స్పష్టంగా నిషేధిస్తుంది. దిగుమతి చేసుకునే సంస్థ భాగస్వాములలో ఒకరిని గురువారం అరెస్టు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. పహల్గామ్ ఉగ్రవాద దాడుల తర్వాత, ప్రభుత్వం మే 2, 2025 నుండి పాకిస్తాన్‌లో ఉత్పత్తి అయిన లేదా ఎగుమతి చేసిన వస్తువుల ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా దిగుమతి చేసుకోవడం లేదా రవాణా చేయడంపై సమగ్ర నిషేధం విధించింది. గతంలో, అటువంటి వస్తువులు 200 శాతం కస్టమ్స్ సుంకానికి లోబడి ఉండేవిఅయితే ఇన్ని కఠినమైన ఆంక్షలు ఉన్నప్పటికీ కొంతమంది దిగుమతిదారులు వస్తువుల మూలాన్ని తప్పుగా పేర్కొని, సంబంధిత షిప్పింగ్ పత్రాలను తారుమారు చేస్తూ ప్రభుత్వాన్ని మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. "రెండు వేర్వేరు సందర్భాలలో ఈ సరుకులను నవా షెవా పోర్టులో స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకులను జంఇ-మూలం అని తప్పుగా పేర్కొన్నారు. కానీ, నిజానికి అవి పాకిస్థాన్ వస్తువులు. భారతదేశంలోకి దిగుమతి చేసుకోవడానికి దుబాయ్ నుంచి వచ్చాయని దర్యాప్తులో తేలింది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటనలో పేర్కొంది.దర్యాప్తులో ఈ వస్తువులను మొదట పాకిస్తాన్ నుండి దుబాయ్‌కు ఒక సెట్ కంటైనర్లు, ఓడలపై రవాణా చేశారని, ఆ తర్వాత భారతదేశానికి వెళ్లే మరొక సెట్ కంటైనర్లు, ఓడలకు బదిలీ చేశారని తేలింది. ఇప్పటివరకు నిర్వహించిన దర్యాప్తులో సేకరించిన పత్రాల విశ్లేషణ, వస్తువులను మరింత పరిశీలించినప్పుడు పాకిస్తాన్‌లోని కరాచీ ఓడరేవు నుండి కార్గో తరలింపు మార్గాలు, దుబాయ్‌లోని జాబెల్ అలీ ఓడరేవు వద్ద భారత ఓడరేవులకు వెళ్లే మార్గంలో ట్రాన్స్‌షిప్‌మెంట్‌లు బయటపడ్డాయి. పాకిస్తాన్ సంస్థలతో డబ్బు బదిలీలు/ఆర్థిక సంబంధాలను కూడా అధికారులు గుర్తించారు. ఇది అక్రమ ఆర్థిక ప్రవాహాల గురించి తీవ్రమైన ఆందోళనలను రేకెత్తించింది. "ఈ మొత్తం కార్యనిర్వహణ విధానం పాకిస్తాన్, యూఏఈ జాతీయులతో కూడిన సంక్లిష్టమైన లావాదేవీల వెబ్ ద్వారా నిర్వహించారు. ఇది వస్తువుల నిజమైన మూలాన్ని, అంటే పాకిస్తాన్‌ను అస్పష్టం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆర్థిక మంత్రిత్వ శాఖ జోడించింది.

# రాహుల్, రేవంత్ టార్గెట్‌గా పీకే ఫైర్



**పాట్నా:** బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం వేడెక్కింది. బీహార్ రాజకీయాల్లో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ స్పీడ్ పెంచారు. అధికార నితీష్ కుమార్, కాంగ్రెస్‌ను టార్గెట్ చేసి తీవ్ర విమర్శలు, ఆరోపణలు చేశారు. తాజాగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిషోర్ సవాల్ విసిరారు. బీహార్ పట్ల రాహుల్‌కు ఉన్న నిబద్ధతను పీకే ప్రశ్నించారు. జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. 'బీహార్‌లో అట్టడుగు వర్గాలతో మంచి సంబంధాలు ఉన్నాయని రాహుల్ గాంధీ చెప్పుకుంటున్నారు. బీహార్‌లోని గ్రామంలో ఒక్క రాత్రి రాహుల్ ఉండాలని సవాల్ చేస్తున్నాను. రాహుల్ రాష్ట్రానికి వస్తున్నారు.. పోతున్నారు. కానీ, ఎలాంటి యాత్రలు చేపట్టడం లేదు. రాహుల్ ఏదైనా ఒక గ్రామంలో ఒక్కరోజు ఉండగలిగితే.. ఆయన వ్యాఖ్యలను నేను అంగీకరిస్తాను. మీరు ఢిల్లీలో కూర్చుని.. బీహారీలను చూసి నవ్వండి. మాకు ఉపన్యాసాలు ఇవ్వడానికి మాత్రం ఇక్కడి రండి అని ఘాటు విమర్శలు చేశారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కూడా పీకే టార్గెట్ చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, టీడీపీతో సంబంధాలున్నాయి. చివరకు కాంగ్రెస్‌లో చేరి ముఖ్యమంత్రి కాగలిగారు. సీఎం అయిన తర్వాత ఆయన బీహారీలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. శ్రమ చేయడం బీహారీల డీఎన్ఏలోనే ఉంది. బీహారీలు శ్రమ చేయడం కోసమే పుట్టారు అంటూ ఆయన మాట్లాడారు. ఆయన ఎందుకు అలా అన్నారు?. బీహారీ ప్రజల గురించి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. బీహారీల ప్రజల పట్ల సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం, అగౌరవం ఉంది. 1989లో అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ బీహార్‌ను అభివృద్ధి కేంద్రంగా మారుస్తానని చెప్పారు. ఆ డబ్బు ఎక్కడికి పోయింది?. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలో ఉంది. కాబట్టి మీరు బీహార్‌కు ఏం చేశారో మాకు చెప్పండి? అని ప్రశ్నించారు. సిక్కులకు జరిగిన అన్యాయానికి కాంగ్రెస్ క్షమాపణ చెబితే.. రాహుల్ గాంధీ బీహార్‌లో ప్రచారం చేసే ముందు బీహారీలకు కూడా క్షమాపణ చెప్పాలి. బీహారీలు శ్రమ కోసమే పుట్టినట్లయితే, మీరు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు? తెలంగాణలో ప్రచారం చేసి అక్కడ మీ ఓట్లు పొందండి. బీహార్‌లో కాంగ్రెస్‌కు ఉనికి లేదు. రాహుల్ గాంధీకి నిజంగా రాజకీయ బలం ఉంటే, ఆయన బీహార్‌లో ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలి. లాలూ పార్టీలో పొత్తు లేకుండా బరిలో దిగాలి అని సవాల్ విసిరారు.

# ఇరాన్‌కు రూ.2.5 లక్షల కోట్లు ప్రతిపాదనను పరిశీలిస్తున్న ట్రంప్ కార్యవర్గం




**ఇంటర్నెట్‌డెస్క్:** పౌరుల అవసరాల కోసం అణు విద్యుత్తు ఉత్పత్తి చేసేందుకు ఇరాన్‌కు సహకరించే అంశాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యవర్గం పరిశీలిస్తోంది. దీనికింద టెహ్రాన్‌కు 30 బిలియన్ డాలర్ల(దాదాపు రూ.2.5 లక్షల కోట్లు) సాయం చేసేలా ప్రతిపాదన ఉన్నట్లు సీఎన్ఎన్ పత్రిక కథనంలో పేర్కొంది. టెహ్రాన్‌ను ఎలాగైనా చర్చలకు టేబుల్ పైకి తీసుకువచ్చేలా అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఇరాన్‌లోని మూడు అణుకేంద్రాలపై అమెరికా దాడులు నిర్వహించిన మర్నాడు ట్రంప్ పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, గల్ఫ్ దేశాల ప్రతినిధులతోను శ్వేతసౌధంలో కొన్ని గంటల పాటు సమావేశం అయ్యారు. అదే సమయంలో కొందరు అమెరికా, పశ్చిమాసియా ప్రతినిధులు ఇరాన్‌కు చెందిన కీలక నాయకులతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణను ప్రకటించిన తర్వాత కూడా ఈ చర్చలు కొనసాగుతున్నట్లు సీఎన్ఎన్ వెల్లడించింది. కాకపోతే ఇరాన్ అణుశుద్ధి చేపట్టకూడదన్న తమ విధానంలో మాత్రం ఎటువంటి రాజీ పడకూడదని అమెరికా భావిస్తోంది. ప్రాథమికంగా పౌర అణు కార్యక్రమానికి 20 నుంచి 30 బిలియన్ డాలర్లు ఖర్చు కావచ్చని అంచనాకు వచ్చింది. అరబ్ భాగస్వాములు కూడా ఈ ఖర్చులో కొంత పంచుకోవాలని అమెరికా ఆశిస్తోంది. కొన్నాళ్ల క్రితం ఇరాన్-అమెరికా మధ్య చర్చల్లో కూడా పౌర అణు విద్యుత్తు కేంద్రాల ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. ఆంక్షల తొలగింపుతోపాటు, వివిధ బ్యాంకుల్లో అమెరికా స్తంభింపజేసిన 6 బిలియన్ డాలర్లను వినియోగించుకొనే అవకాశం కల్పించాలన్న ప్రతిపాదన వచ్చింది. మరోవైపు ఇరాన్ మాత్రం అణుచర్చలు జరిపే ఉద్దేశం తమకు లేదని ఇప్పటికే తేల్చిచెప్పింది. ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఈ విషయాన్ని వెల్లడించారు. అమెరికా చేసిన దాడులు తమ అణుకేంద్రాలకు తీవ్ర నష్టం కలిగించాయని చెప్పారు. ప్రస్తుతం ఈ చర్చల కోసం ఖతార్ మధ్యవర్తిత్వం వహిస్తోందని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ వెల్లడించారు. ఇటీవల జరిగిన నాటో సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ వచ్చే వారం టెహ్రాన్‌తో చర్చలు జరుపుతానని ప్రకటించడం గమనార్హం.

# హార్ముజ్ మూసివేత గండం గడిచినట్లేనా?!

ఇరాన్‌పై ఇజ్రాయెల్ అమెరికాల యుద్ధం నేపథ్యంలో హార్ముజ్ జల సంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రకటించడం కలకలం రేపింది. దీనికి ఎందుకంత ప్రాధాన్యం? ఇది ఇరాన్‌కు ఉత్తర భాగంలో, ఒమన్, యూఏఈ దేశాలకు పశ్చిమ భూభాగంలో ఉంటుంది. ఈ జలసంధి ఎంట్రీ, ఎగ్జిట్ ప్రాంతాల్లో 50 కి.మీ. వెడల్పుతో ఉంటుంది. లోతు చాల ఎక్కువగా ఉండి పెద్ద రవాణా నౌకలు కూడా ప్రయాణించడానికి అనువుగా ఉంటుంది. ఇది గల్ఫ్ దేశాలను అరేబియా సముద్రానికి అనుసంధానిస్తుంది. హార్ముజ్ జలసంధి ద్వారా ఒక్క ఇరాన్ కాకుండా ఇంకా గల్ఫ్ దేశాలైన ఇరాక్, కువైట్, ఖతర్, సౌదీ అరేబియా, యూఏఈలు కూడా ఆయిల్ సరఫరా చేస్తుంటాయి. అమెరికాలోని ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ అంచనా ప్రకారం 2023లో ఈ జలసంధి ద్వారా 2 కోట్ల బారెల్ల క్రూడ్ ఆయిల్ని ఆ యా గల్ఫ్ దేశాలు సరఫరా చేశాయి. దీని విలువ సుమారు 600 బిలియన్ల డాలర్లు. ఇది ఒక్క ఏడాదిలో జరిగిన ఆయిల్ సరఫరా విలువ. యూకే ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మాజీ డైరెక్టర్ సర్ అలెక్ యూన్గర్ అంచనా ప్రకారం ఈ జలసంధిని మూసివేయడం వల్ల ఆయిల్ రేట్లు అంచనాకు మించి పెరిగే అవకాశముంటుంది. ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా ప్రభావి తమవుతాయి. ఈ జలసంధి ద్వారా ముఖ్యంగా ఆసియా దేశాలకు ఆయిల్ సరఫరా అవుతోంది. చైనా దిగుమతి చేసుకొనే 90% ఆయిల్ ఒక్క ఇరాన్ నుంచే సప్లై అవుతుంది. ఇండియా 60% క్రూడ్‌ను దిగుమతి చేసుకుంటోంది. దక్షిణ కొరియా 60%, జపాన్ ఉపయోగించే ఆయిల్‌లో మూడొంతులు ఈ జలసంధి ద్వారానే దిగుమతి అవుతోంది.

## ప్రపంచ పోలీసు క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపిక




**ఢిల్లీ:** ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్నారు. "పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక కీడ్రలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు" అని అమిత్ షా వివరించారు.

## పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనండి



పిల్లలను కనే అవకాశం ఉన్నవాళ్లు కనీసం ముగ్గురిని కనాలని టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ కోరారు. అమెరికాలో జననాల రేటు తగ్గుతుండటంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతున్నదని, దాన్ని నివారించాలంటే సంతానం కనగలిగిన వాళ్లు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని ఇటీవల ఫార్చ్యూన్ నివేదిక పేర్కొన్నది. దాన్ని ఉటంకిస్తూ మస్క్ తాజా పోస్టు చేశారు. ఈ నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ తదితర దేశాల్లో జననాల రేటు ప్రతి ఏడాది తగ్గుతోందని, దాంతో జనాభా క్రమంగా పడిపోతోందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. అమెరికా లాంటి దేశాల్లో జననాల రేటు తగ్గుతుండటం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20 ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటీవల యూఎన్‌ఎఫ్‌పీఏ విడుదల చేసిన నివేదిక.. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుతున్నట్లు వెల్లడించింది. పలు ఆరోగ్య సమస్యల వల్ల దాదాపు వందల మిలియన్ల మంది ప్రజలు తాము కోరుకున్నంత మంది పిల్లలను కనలేకపోతున్నారని ఏజెన్సీ పేర్కొంది. సరైన భాగస్వామి దొరకకపోవడం పిల్లలను పెంచడానికి అధిక ఖర్చులు లాంటివి కూడా కారణమవుతున్నాయని తెలిపింది. మరోవైపు సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని యూఎన్‌ఎఫ్‌పీఏ భారత ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నార్ పేర్కొన్నారు.

## స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దు



**ఇంటర్నెట్ డెస్క్:** ఒకే ఒక్క కుటుంబం వల్ల దేశంలో అత్యయిక పరిస్థితి ఏర్పడిందంటూ కేంద్ర మంత్రి జైశంకర్ కాంగ్రెస్‌ను పరోక్షంగా దుయ్యబట్టారు. కుర్చీ కోసం వారు ఏదైనా చేస్తారంటూ విమర్శలు గుప్పించారు. ఎమర్జెన్సీ ప్రకటించి 50 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ హయాంలో విధించిన ఎమర్జెన్సీ వల్ల దేశవ్యాప్తంగా చాలామంది జైళ్లలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. దేశంలో కాంగ్రెస్ హయాంలో అవినీతి పెరిగిపోవడం, ద్రవ్యోల్బణం ఎక్కువవడం వల్ల ప్రభుత్వానికి ప్రజాదరణ బాగా పడిపోయిందని జైశంకర్ అన్నారు. స్వేచ్ఛను ఎప్పుడూ తేలిగ్గా తీసుకోవద్దనే పాఠాన్ని అత్యవసర పరిస్థితి నుంచి దేశం నేర్చుకుందని అన్నారు. అంతర్గత కారణాల వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లినట్లు పేర్కొంటూ నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ 50 ఏళ్ల క్రితం 1975 జూన్ 25న ఎమర్జెన్సీ ప్రకటించారని జైశంకర్ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో కాంగ్రెస్ భారత రాజ్యాంగ విలువలను పక్కనపెట్టిందని.. ప్రజల ప్రాథమిక హక్కులు నిలిపివేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అప్పట్లో దేశ పౌరులు, పత్రికల ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ తీవ్ర అణచివేతకు గురయ్యాయని, సుమారు 1.5 లక్షల మంది జైలు పాలైనట్లు తెలిపారు. అందువల్లే జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా జరుపుకున్నామన్నారు. కొంతమంది వ్యక్తులు రాజ్యాంగాన్ని పట్టుకొని ప్రజల్లో తిరుగుతారే కానీ.. వారి ఉద్దేశాలు మాత్రం రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా ఉంటాయని విమర్శించారు. తాము చేసిన తప్పుల గురించి కాంగ్రెస్ నేతలు ఎప్పుడూ విచారం వ్యక్తంచేయరని.. వారి నిర్ణయాలు తప్పని ఒప్పుకోరని దుయ్యబట్టారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అత్యవసర పరిస్థితికి 50 ఏళ్లు పూర్తవడంతో నాటి పరిస్థితులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించింది. రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఎమర్జెన్సీ నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించినట్లు కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఇందులోభాగంగా అత్యవసర పరిస్థితికి సంబంధించిన అన్ని చట్టపరమైన రికార్డులను సేకరించి.. భావితరాల కోసం వాటిని భద్రపరచాలని ప్రధాని మోదీ అధికారులను ఆదేశించారు.

# టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..

-మొదటిపేజీ తరువాయి

అయ్యారు. సీఎంకు గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ ఏఐ హ్యాకథాన్ నిర్వహించారు. హ్యాకథాన్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే కృత్రిమ మేధ హ్యాకథాన్ ప్రారంభించారు. అయితే.. పోలీస్ ఏఐ హ్యాకథాన్ మూడు రోజుల పాటు జరగనుంది. పోలీస్ శాఖలో కృత్తిమ మేథ వినియోగంపై పలు ప్రదర్శనలు జరిగాయి. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించానని ఉద్ఘాటించారు. ఇప్పుడు టెక్నాలజీ ఉంది.. ఎవరైనా తప్పు చేస్తే ఏం చేయాలో చేసి చూపిస్తానని హెచ్చరించారు. పల్నాడులో ఏం జరిగిందో మీరు చూశారని తెలిపారు. తప్పు చేసి మళ్లీ బుకాయిస్తున్నారని జగన్‌పై మండిపడ్డారు. గంజాయి పండిస్తాం తమను అడగొద్దని అంటే తాటతీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. తెనాలిలో రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌ని మాజీ సీఎం జగన్ పరామర్శించారని దుయ్యబట్టారు. గంజాయి బ్యాచ్ కోసం శాంతిభద్రతల సమస్య సృష్టిస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. జగన్ తన బాబాయిని చంపి నా మీద నెపం మోపి నాటకాలు ఆడారని ధ్వజమెత్తారు సీఎం చంద్రబాబు. వివేకాది గుండెపోటు అని ప్రచారం చేసి పోస్టుమార్టం తర్వాత డ్రామా ఆడారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలీసులు అప్పుడు ఏమాయిపోయారని ప్రశ్నించారు. ఘోరాతి ఘోరంగా చంపినవాళ్లు రాజకీయాలకు అర్హులా అని నిలదీశారు. ఒకప్పుడు రౌడీల పక్కన నిలబడాలంటేనే రాజకీయ నేతలు సిగ్గుపడేవాళ్లని అన్నారు. ఇప్పుడు రౌడీలే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో పోలీసులే చొరవ తీసుకోవాలని సూచించారు. సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటు ఉండదని స్పష్టం చేశారు. నేర నియంత్రణ అదుపులో ఉన్న రాష్ట్రాల్లోనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.




**గ్రీవెన్స్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు**

శనివారం నుంచి రెండు రోజులపాటు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేపట్టారు. రేపు(శనివారం) పార్టీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఎల్లుండి(ఆదివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. జూన్ 2వ తేదీ నుంచి ప్రజల్లోకి కూటమి నేతలు వెళ్లేలా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు కూటమి నేతలు వివరించనున్నారు. ఈ కార్యచరణపై నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

**టెక్నాలజీ ద్వారా జీరో క్రైం..**

ర్యాపిడో వ్యవస్థాపకులు మన గుంటూరుకు చెందిన వారే. యాప్ ద్వారా ఆటోలను అనుసంధానం చేసి ప్రయాణ సేవలు అందిస్తున్నారు. ఇప్పుడు అది బిలియన్ డాలర్ల కంపెనీ గా మారింది. వినూత్నంగా ఆలోచిస్తే ప్రపంచాన్ని శాసించే అవకాశం వస్తుంది. ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చాం. టెక్నాలజీ ద్వారా జీరో క్రైం సాధ్యం. ఆడబిడ్డలను వేధిస్తే అదే వారికి చివరి రోజు కావాలి. వైఎస్ వివేకానందరెడ్డి హత్యలో అసలు విషయం గూగుల్ టేకౌట్ ద్వారా బయటికొచ్చింది. సాంకేతికత సరిగ్గా వినియోగించుకుంటే ఫలితాలు వస్తాయి. మాజీ సీఎం తెనాలికి వచ్చి గంజాయి బ్యాచ్ ను పరామర్శించారు. ప్రజలను వేధించే వారిని అలాగే వదిలేయాలా. బాబాయ్‌ని చంపి ఎన్ని నాటకాలు ఆడారో మీరు చూశారు. టీవీల్లో గుండెపోటు.. పోస్ట్ మార్టం తర్వాత గొడ్డలి పోటు అయింది. తెల్లారే సరికి ఆ కత్తి నా చేతిలో పెట్టి నారాసుర రక్త చరిత్ర అన్నారు. ఆ రోజే హంతకులను అరెస్టు చేయకపోవటం తప్పు. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదు. ఒకప్పుడు రౌడీ పక్కన నిలబడాలంటే రాజకీయ నాయకులు సిగ్గు పడేవారు. ఇప్పుడు రౌడీలు రాజకీయ నాయకులుగా మారారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు" అని చంద్రబాబు హెచ్చరించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గిన్నిస్ బుక్‌లోని బాబు మోసాలు, దుర్మార్గాలు

-మొదటిపేజీ తరువాయి

ప్రారంభించిన అనంతరం.. రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు మోసాలను గుర్తుచేసేందుకే ఈ కార్యక్రమం. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు... ఇప్పుడు సంపద ఎలా సృష్టించాలో, సూపర్ సిక్స్ హామీలు ఎలా అమలు చేయాలో చెవిలో చెప్పాలంటున్నారు!. హామీలను తేలికగా ఇచ్చినట్లే.. అంతే తేలికగా కొట్టిపారేస్తుంటారాయన. అందుకే ఏడాది కాలంలోనే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పూర్తి స్థాయిలో నిర్వీర్యం చేయాలన్న కుట్రలతో చంద్రబాబు సర్కార్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది. వైఎస్సార్‌సీపీ నేతలను, కార్యకర్తలందరినీ జైల్లో పెట్టాలన్నది చంద్రబాబు కోరిక. వైఎస్సార్ సీపీ నేతలపై దాడులు చేసి.. బాధితులపైనే హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారు. కానీ వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉండగా.. చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో అన్ని ఆధారాలతోనే చంద్రబాబుపై కేసు నమోదు చేశాం. .. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన మంచి చాలా ఉండేది. చంద్రబాబు దుర్మార్గాలను చెబుతూ పోతే వారం రోజులు పడుతుంది. చంద్రబాబు మోసాలు, దుర్మార్గాలను గిన్నిస్ బుక్‌లోకి ఎక్కించొచ్చు. అబద్ధాలను ప్రచారంలో చంద్రబాబును మించినవారు లేరు. రాష్ట్రంలో మట్టి, ఇసుకను ఎల్లో మాఫియా మింగేస్తోంది. కూటమి నేతలు ఇళ్లకు వస్తే నిలదీయడానికి.. చంద్రబాబు మెడలు వంచడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారు. మన దేశంలో రీకాల్ సిస్టం లేదు.. లేకపోతే చంద్రబాబు సర్కార్‌కు పదవీ గండం ఉండేది.

.. హామీలపై ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గం. గడికోట శ్రీకాంత్ రెడ్డి పై ఎస్సీ/ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదు చేయడం దారుణం. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిత్వ హననం చేసేందుకు, ఆయన్ని లేకుండా చేసేందుకు టీడీపీ కుట్రలు చేస్తోంది. ఆయనకు ఉన్న భద్రతను తొలగించింది. పేరుకే జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత.. ఆచరణలో అమలు చేయడం లేదు.

.. సింగయ్య మృతి కేసులో జగన్‌పై కేసు నమోదు.. దుర్మార్గానికి పరాకాష్ట. ఎన్ని బెదిరింపులు వచ్చినా సత్తెనపల్లి లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని చూసేందుకు జనం పోటెత్తారు. వైఎస్ జగన్‌ను ఎంత అణచి వేయాలని చూస్తే... అంత ఎదుగుతారు. మంచి పనులు చేస్తే జనం ఆదరిస్తారన్న విషయాన్ని చంద్రబాబు గ్రహించాలి. వైఎస్ జగన్‌కు మద్దతుగా లక్షల మంది ఉన్నారు. వైఎస్సార్‌సీపీ తిరిగి అధికారంలోకి వస్తే కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం. సూపర్ సిక్స్ పథకాలు ఎలా అమలు చేయాలో బాబు చెవిలో చెప్పాలట..!

.. హామీలను త్రికరణ శుద్ధి తో అమలు చేస్తామని చెప్పి చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాట తప్పారు. అందుకే రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఇంటింటికీ వచ్చే మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలను నిలదీయాలి. చంద్రబాబు మోసాలను ప్రజల్లో తీసుకెళ్లండి" అని సజ్జల పార్టీ శ్రేణులను ఉద్దేశించి పిలుపు ఇచ్చారు.

ఇంకా రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్ట్ కార్యక్రమంలో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు చంద్రబాబు మోసాలను వివరించారు.

"టీడీపీ కూటమి గెలుపు పై ఇప్పటికీ ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయి. ఈవీఎంల అక్రమాల ద్వారా గెలిచారని ప్రజలు భావిస్తున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు సర్కార్ విఫలమైంది. చంద్రబాబు అక్రమ కేసులకు వైఎస్సార్ సీపీ నేతలు భయపడరు. నారా లోకేష్ రెడ్ బుక్‌ను ఎడమ కాలితో తన్ని ఎదిరిస్తాం. ప్రజలకు అండగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడూ ఉంటారు"

ప్రజా సమస్యలపై పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పవన్ కళ్యాణ్ ఎందుకు మాట్లాడరు?. దళిత, గిరిజన బాలికల పై అఘాయిత్యాలు జరిగితే పవన్‌కు పట్టదా?.

చంద్రబాబు మోసాలను ప్రజల్లో కి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఎన్నికల కు ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అనేక హామీలు ఇచ్చారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు. చంద్రబాబుకు తెలిసిన ఏకైక విద్య వెన్నుపోటు. అప్పుడు ఎన్టీఆర్ కు... ఇప్పుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచిన ఘనుడు చంద్రబాబు నాయుడు. ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే. నవరత్నాలను పకడ్బందీగా అమలు చేసి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు. ఇప్పుడు వైఎస్సార్ సీపీ పోరాట ఫలితంగా తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం. టీడీపీ కూటమి పై రోజు రోజుకూ ప్రజా వ్యతిరేకత పెరుగుతోంది. టీడీపీ ఓటమి ఖాయం అని చాలా సర్వేలు వెల్లడిస్తున్నాయి. చంద్రబాబు, లోకేష్ ప్రతి రోజూ జగన్ జపం చేస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వం లో రైతులకు గిట్టుబాటు ధరలు దక్కటం లేదు. రైతులను గాలికొదిలేసి... మద్యం వ్యాపారులకు మాత్రమే చంద్రబాబు గిట్టుబాటు ధరలు కల్పించారు. టీడీపీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులన్నీ అమరావతి లో ఖర్చు చేస్తున్నారు. మిగిలిన జిల్లాల అభివృద్ధిపై చంద్రబాబు సర్కార్ నిర్లక్ష్యం వహిస్తోంది.

# చంద్రబాబు వ్యాఖ్యలు.. విశ్వాసం పెంచేందుకేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫుల్లు కాన్ఫిడెన్స్ లో ఉన్నారు. ఆయన ఎక్కడకు వెళ్లినా ఒక మాట మాత్రం ఖచ్చితంగా చెబుతున్నారు. మళ్లీ ఆ భూతాన్ని రానివ్వనంటూ వివిధ వర్గాల వారికి హామీ ఇస్తున్నారు. అంటే జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కారని చంద్రబాబు ఫిక్స్ అయినట్లే కనిపిస్తుంది. తాజాగా ఫిక్కీ సమావేశంలోనూ జగన్ పేరు ఎత్తకుండా ఆ భూతాన్ని మళ్లీ రానివ్వనని, నాది హామీ అంటూ పారిశ్రామికవేత్తలకు చంద్రబాబు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు. కొత్త రాష్ట్రంలోనూ, నూతన రాజధానిలోనూ పెట్టుబడులు సమకూరాలంటే ఖచ్చితంగా అలాంటి హామీ ఇవ్వాల్సిందేనని, అందుకే చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండ ఉండి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.. రాకుండా అడ్డుకోవడానికి చంద్రబాబు వల్ల సాధ్యం కాదు. కాకపోవచ్చు కూడా. అధికార పార్టీ అది ఏదైనా.. వైసీపీ అయినా టీడీపీ అయినా మరొకటి అయినా ప్రజలు మార్పు కోరుకుంటారు. రానివ్వకుండా ఉండేది ఓటర్లు మాత్రమేనని వైసీపీ నేతలు అంటున్నారు. చంద్రబాబు చేసే పనులను ప్రజలు గమనిస్తున్నారని, ఏడాదిలోనే ఒక ప్రభుత్వంపై ఇంతటి వ్యతిరేకత వ్యక్తమవ్వడం ఎక్కడా చూడాలేదని వైఎస్ జగన్ సాక్షాత్తూ వ్యాఖ్యానించారు. అధికార పార్టీపై సహజంగా వ్యతిరేకత ఉంటుంది. ఎంత మంచి చేసినా కొందరికే అందుతుంది. మిగిలిన వారిలో అసంతృప్తి రగులుతుంది. మరొకవైపు ఎమ్మెల్యేలపై పెరిగే అసంతృప్తి ఎన్నికల సమయానికి కాని తెలియదు.. వైసీపీ అధినేత జగన్ కూడా ఆ అసంతృప్తిని గమనించి చాలా మంది ఎమ్మెల్యేలను మొన్నటి ఎన్నికల్లో నియోజకవర్గాలనే మార్చారు. మంత్రులను కూడా వదిలిపెట్టకుండా షిఫ్ట్ చేసేశారు. అయినా అలా మార్చిన వారిలో ఎవరూ గెలవకపోవడం ఇక్కడ చూడాలి. ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును కూడా ప్రజలు బేరీజు వేసుకుంటారు. ఏపీ ఎన్నికలు పార్లమెంటు, అసెంబ్లీ ఒకేసారి జరుగుతాయి కాబట్టి తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం పనితీరు ప్రభావం కూడా కొంత పడుతుంది. అది అడ్వాంటేజీగా మరుతుందా? లేక అదే ఇబ్బందిగా తలెత్తుతుందా? అన్నది ఫలితాల తర్వాత మాత్రమే తేలుతుంది. అంతే కాని నేతల చేతుల్లో ఒకరి గెలుపును అడ్డుకోవడమంటే ఇప్పటికీ కొందరే దశాబ్దాల నుంచి ముఖ్యమంత్రులుగా చెలామణి అయ్యేవారు. తమిళనాడు వంటి రాష్ట్రంలో బీజేపీ ఇప్పటి వరకూ కాలుమోపకపోవడాన్ని కూడా ఉదహరిస్తున్నారు. అది ఎన్ని ట్రిక్కులు ప్లే చేసినా చివరకు తమిళనాడు విషయానికి వచ్చేసరికి రాజకీయంగా ఇబ్బంది పడుతుంది. అక్కడ పొత్తులు కూడా పనిచేయడం లేదు. తెలంగాణలోనూ సుదీర్ఘకాలం నుంచి చేస్తున్న పోరాటం విజయం వైపు నడవలేదు. మహారాష్ట్రలో ఒకసారి బీజేపీని కూడా కాదని అక్కడ కాంగ్రెస్ కూటమికి ప్రజలు పట్టం కట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే నేతల చేతుల్లో ఒకరి గెలుపు ఆపడం సాధ్యపడదని, అయితే ఆ మాత్రం నమ్మకం లేకపోతే ముందుకు వెళ్లలేక అలా చెప్పుకుంటూ వెళతారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. మూడు పార్టీలు కలిసినా విజయం సాధిస్తాయన్న నమ్మకం ఉండదు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత మూడు పార్టీలపై పడుతుంది. నిరుద్యోగులకు అసలైన పండగ అందరూ కార్యకర్తలకు... తెలంగాణలో వరసగా రెండు సార్లు బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడోసారి కూడా తమదే విజయమని కేసీఆర్ ధీమాగా ఉన్నారు. తానే శాశ్వత ముఖ్యమంత్రి భ్రమించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను పెద్దగా మార్పు చేయకుండానే ఎన్నికలకు వెళ్లి చేతులు కాల్చుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ఇక కార్యకర్తలకు అందరికీ న్యాయం జరగదు. ఏ పార్టీ అయినా కొందరికే వారి అవసరాలను తీర్చగలుగుతుంది. స్థానిక ఎమ్మెల్యేలు కూడా వేల సంఖ్యలో ఉన్న ముఖ్యమైన కార్యకర్తలను మెప్పించడం ఏ ప్రభుత్వానికి సాధ్యం కాదు. అందుకే కార్యకర్తలు కూడా ప్రతి ఎన్నికల్లో తమ వైఖరిని మార్చుకుంటారన్న రాజకీయ విశ్లేషణలు వెలువడుతున్నాయి. మరి భూతాన్ని రానివ్వనన్న ధైర్యం చంద్రబాబు లో రావడానికి కారణమేంటో మాత్రం తెలియదు.

## కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీలను పెంచదు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. శుక్రవారం విశాఖపట్నంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రాయలసీమ ప్రాంతంలో సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. 24 గంటల పాటు గ్రీన్‌ఎనర్జీని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు మంత్రి గొట్టిపాటి రవి కుమార్. రూ.14 కోట్ల వ్యయంతో విశాఖపట్నంలో సూపర్ ఈసీబీసీ భవనాన్ని నిర్మించి ప్రారంభించామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ భవనం 50 శాతం వరకు విద్యుత్ ఆదా చేస్తోందని అన్నారు. సూపర్ ఈసీబీసీ భవనంలో విద్యుత్ ఉద్యోగుల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ శిక్షణ కేంద్రం దేశంలోనే గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఏపీవ్యాప్తంగా విద్యుత్ శాఖలో 180 మందికి కారుణ్య నియామకాలు చేశామని వెల్లడించారు. ఏపీలో విద్యుత్ కనెక్షన్ లేని గృహం ఉండకూడదని సీఎం చంద్రబాబు తనను ఆదేశించారని అన్నారు. మారుమూల గిరిజన తండాలకు కూడా విద్యుత్ సౌకర్యం కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

**విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలి: గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సీఎం చంద్రబాబుకి అత్యంత ప్రేమ అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విద్యుత్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని ప్రభుత్వ సీఎస్‌ను కోరారు. భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయని తెలిపారు. హౌసింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని అన్నారు. భవిష్యత్తులో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చని చెప్పారు. ఈసీబీసీ భవనం తమ భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టమని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## బాల సంరక్షణ యోజన కింద రూ.10 లక్షల ఆర్థిక సాయం

-మొదటిపేజీ తరువాయి

సుమామణి కుమార్తెకు అందేలా చర్యలు తీసుకున్నట్లు పురందేశ్వరి వివరించారు. సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా మిగతా డబ్బులు అందించినట్లు అధికారులు వెల్లడించారు.

## కొత్త ప్లాన్‌లతో జగన్ వ్యూహాలు

-మొదటిపేజీ తరువాయి

టీం మోహిత్ రెడ్డిని విచారించనుంది. ఆ తర్వాత మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయి. చివారఖరుగా జగన్ వైపు సిట్ చూసే అవకాశముందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. మరొక వైపు ఇదే కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు కూడా ఈ కేసును సీరియస్ గా తీసుకుని మద్యం కుంభకోణం ద్వారా అందిన నిధులను మనీలాండరింగ్ చేసినట్లు కూడా ఈడీ తన కోణంలో దర్యాప్తు చేస్తుంది. మద్యం కుంభకోణంలో వచ్చిన నగదును కొంత భాగం మొన్నటి ఎన్నికలకు వినియోగించారని సిట్ దర్యాప్తులో వెల్లడయింది. నేతలను అరెస్ట్ చేసినంత మాత్రాన పార్టీ బలహీనం కాదు. అదే పార్టీ అధినేత ను కేసుల్లో ఇరికిస్తే నేతల నుంచి క్యాడర్ వరకూ భయపడే అవకాశముందని భావించి త్వరలోనే జగన్ అరెస్ట్ జరగవచ్చున్న ప్రచారం ఏపీ వ్యాప్తంగా చర్చజరుగుతుంది. దీంతో పాటు జగన్ కూడా అరెస్ట్ కావడానికి మానసికంగా సిద్ధంగానే ఉన్నారు. అందుకే ప్రతి సమావేశంలో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేస్తే మూడు నాలుగు నెలల తర్వాత బెయిల్ పై బయటకు వస్తామని, భయపడేది లేదని చెబుతుండటం ఇందుకు అద్దం పడుతుంది. అందుకే జగన్ కూటమి పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంలో చంద్రబాబు సర్కార్ పై నేరుగా ప్రత్యక్ష్య యుద్ధానికి సిద్ధమయ్యారని కనపడుతుంది. దాదాపు నలభై రోజుల పాటు సాగే రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫేస్టో తర్వాత మరొక కార్యక్రమంతో జనం ముందుకు వెళ్లాలని జగన్ టీం ప్లాన్ చేసుకున్నట్లు కనపడుతుంది. అందుకోసం వరసగా ఇప్పటికే వివిధ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ వారికి మద్దతుగా ఒకదాని వెంట మరొకటి కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్లు కనపడుతుంది. ఇప్పటికే జగన్ టీం దీనికిసంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిసింది. ఒకవేళ తాను జైలుకు వెళ్లినా నేతలు ఆ కార్యక్రమాలను అమలు చేసేలా ప్లాన్ చే?యాలని ముఖ్య నేతలకు జగన్ ఇప్పటికే సూచించినట్లు తెలిసింది. ఏడాది ముందు నుంచే పదకొండు సీట్లు వచ్చినా క్యాడర్ లో నీరసం ఆవరించకుండా వి

## లడ్డులో కెమికల్ తో కూడిన ఆయిల్ తేల్చి చెప్పిన దర్యాప్తు బృందం



**తిరుమల :** టీటీడీ లడ్డూ వివాదం ఒక కొలిక్కి వచ్చేలా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేపడుతున్న సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డులో జంతు కొవ్వు కలిపారని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ తరుణంలో ఇది పెను వివాదానికి దారి తీసింది. దీంతో సుప్రీంకోర్టు స్పందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సంయుక్తంగా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. గత కొద్ది నెలలుగా ఈ బృందం తిరుమల కేంద్రంగా విచారణ చేపట్టింది. లడ్డు వివాదానికి సంబంధించి విచారణ ఒక కొలిక్కి తెచ్చే ప్రయత్నం జరిగింది. అయితే శ్రీవారి లడ్డు తయారీకే కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ దేవాలయాల్లో సైతం ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం కోర్టుకు నివేదించడం విశేషం. కొద్ది రోజులుగా సిబిఐ అధికారి నేతృత్వంలో ఈ విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల విచారణ నివేదికను హైకోర్టుకు అందించింది ఈ బృందం. తిరుమల తో పాటు కాణిపాకం, శ్రీకాళహస్తి, శ్రీశైలం, విజయవాడ, కనకదుర్గ, ద్వారకాతిరుమల, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయాల్లో ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందని తమ దర్యాప్తులో తేలినట్లు సిబిఐ అడ్వకేట్ హైకోర్టుకు నివేదించారు. అయితే ఇది కల్తీ నెయ్యి అనడం కంటే ఆవు నెయ్యి పేరుతో పామాయిల్ లో కెమికల్స్ కలిపి ఆవు నెయ్యిల కనబడేలా, సువాసన వచ్చేలా చేసి ప్రసాదాలకు సరఫరా చేశారని కోర్టుకు నివేదించారు. దీంతో జంతువు అనే పదం రాకుండా.. పామాయిల్ అని నివేదించడం ఈ కేసులో కీలక పరిణామంగా భావిస్తున్నారు. భక్తుల ఆందోళన తిరుమలలోతయారీకి వినియోగించే నెయ్యిలో జంతువు కలిసిందనే వార్త యావత్ ప్రపంచంలో ఉన్న శ్రీవారి భక్తులను కలచివేసింది. అయితే దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. రాజకీయ దురుద్దేశంతోనే కూటమి ప్రభుత్వం తిరుమలలో జంతువు కలిపారని ఆరోపిస్తున్నారని.. నిష్పక్షపాత విచారణ జరగాలని టీటీడీ పూర్వపు అధ్యక్షుడు వైవి సుబ్బారెడ్డి పిటిషన్ వేశారు. దీనిపై స్పందించిన అత్యున్నత న్యాయస్థానం దర్యాప్తు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక బృందాన్ని నియమించింది. దీనికి సిబిఐ అధికారి నేతృత్వం వహిస్తున్నారు. అయితే ఇప్పటికే దీనికి సంబంధించి చాలా మంది అరెస్టులు కూడా జరిగాయి. అయితే ఇప్పుడు కేసు తుది దశకు చేరుకుంటోంది. నెయ్యిలో కల్తీ అయితే జరిగిందని అది పామాయిల్ తో కూడిన కెమికల్ అని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. కానీ అసలు విషయం పై క్లారిటీ రానుంది కొద్దిరోజుల్లో.. అంతవరకు వెయిట్ చేయక తప్పదు.

# గురుకుల పాఠశాలలో మూడు సంవత్సరాల పైబడి పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేయాలి

**ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుళ్ళపల్లి ప్రభాకర్**



**బద్వేల్ జూన్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ పట్టణంలోని మడకలవారి పల్లె అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య కడప జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల నందు విద్యార్థులకు సరైన భోజనం కల్పించకుండా, మినరల్ వాటర్ సదుపాయం లేకుండా, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించడం లేదని ఆయన ఆరోపించారు. గురుకుల పాఠశాల పరిశీలన చేయాలంటే జిల్లా కలెక్టర్ గారి పర్మిషన్ లేదా ప్రిన్సిపల్ సెక్రెటరీ పర్మిషన్ ఉండాలి. అనే సాకుతో ఈ పాఠశాలలోకి ఎవరూ రారు అంతా మేమే అని తమదైన శైలిలో ఇక్కడ ప్రిన్సిపల్ మరియు పనిచేస్తున్న సిబ్బంది వ్యవహరిస్తున్నారని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల్లో బదిలీలు జరుగుతున్న పది సంవత్సరాల నుండి ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది బదిలీలు జరగకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గతంలో పనిచేసిన ప్రిన్సిపాల్ కొంత ఫర్నిచర్ ను మాయం చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని, అదేవిధంగా గురుకుల పాఠశాల నందు నాడు నేడు పనుల్లో చాలా అవినీతి జరిగిందని, అదేవిధంగా ఎవరైనా విద్యార్థులు ఇక్కడ అడ్మిషన్ చేయాలంటే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ గారు ఈ పాఠశాలను తనిఖీ చేసి ఇక్కడ విద్యార్థులకు మంచి వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మూడు సంవత్సరాల పైబడి ఇక్కడ పని చేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి కొత్త సిబ్బందిని ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు మంచి వసతులు ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు మధు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ దురంధరుడు పాములపర్తి



సమకాలీన రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకొని తదనుగుణంగా సానుకూల వాతావరణం ఏర్పరచుకుని పరిపాలన సాగించిన వాడే సమర్థుడైన నాయకుడు కాగలడు అనేది అర్థశాస్త్ర రచయిత అయిన కౌటిల్యుడిగా పేరున్న చాణక్యుని అభిప్రాయం. ఆ అభిప్రాయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకొని, తదనుగుణంగా నడుచుకొని బలం, బలగం లేకున్నా, దేశ రాజకీయాలపై చెరగని ముద్ర వేయ గలిగారు పి.వి. నరసింహారావు. దక్షిణ భారతావని నుండి ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన తొలి నేతగా, ఒకే ఒక తెలుగువానిగా, నరసింహారావు కార్యదీక్షత, దార్శనికత ద్వారా ఖ్యాతి గడించారు. "పి.వి"గా లబ్ద ప్రతిష్టులైన ఆయన బహు భాషావేత్త, రచయిత. స్నాతకోత్తర న్యాయశాస్త్ర కోవిదులు, "అపర చాణక్యుడిగా" పేరొందారు. ఆంధ్ర ప్రదేశ్ లోని వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 1921 జూన్ 28 న రుక్నాబాయి, సీతారామారావు దంపతులకు పి.వి జన్మించారు. వరంగల్లు జిల్లాలోనే ప్రాథమిక విద్య మొదలు పెట్టారు. తరువాత కరీంనగర్ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామానికి చెందిన పాములపర్తి రంగారావు, రుక్మిణమ్మలు ఆయనను దత్తత తీసుకోవడంతో అప్పటినుండీ పాములపర్తి వెంకట నరసింహారావు అయ్యారు. 1938 లోనే హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో చేరి నిజాము ప్రభుత్వ నిషేధాన్ని ధిక్కరిస్తూ "వందేమాతరం" గేయాన్ని పాడారు. తాను చదువుకుంటున్న ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఆయనను బహిష్కరించారు. దాంతో ఓ మిత్రుడి సాయంతో నాగపూరు విశ్వవిద్యాలయంలో చేరి నాగపూరులో ఆ మిత్రుని ఇంట్లోనే ఉంటూ, 1940 నుండి 1944 వరకు ఎల్.ఎల్.బి చదివారు. స్వామి రామానంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావుల అనుయాయిగా స్వాతంత్ర్యోద్యమం లోను, హైదరాబాదు విముక్తి పోరాటంలోను పాల్గొన్నారు. 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి, రాష్ట్ర మంత్రిగా, ముఖ్య మంత్రిగా కేంద్ర మంత్రిగా, చివరకు ప్రధానిగా తన మేధాశక్తితో, క్రమానుగతంగా ఉన్నత పదవులను, కైవసం చేసుకున్న రాజనీతిజ్ఞులు ఆయన. కాంగ్రెస్ హయాంలో, పూర్తి సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని, తన చాకచక్యంతో చాణక్యనీతితో, పూర్తి కాలం నడిపించిన మేధావి. 1957 లో మంథని నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై, వరుసగా నాలుగు సార్లు గెలిచారు. 1962 లో మొదటిసారి రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం పొంది, 62 నుండి 64 వరకు న్యాయ సమాచార మంత్రిగా, 64 నుండి 67 వరకు దేవాదాయ, న్యాయబీ 67 లో వైద్య ఆరోగ్య 68 నుండి 71 వరకు న్యాయ, సమాచార శాఖలను నిర్వహించారు. 77లో లోకసభకు ఎన్నికైనారు. జనవరి 1980 – జూలై 1984 కేంద్ర విదేశ వ్యవహారాల మంత్రి జూలై 1984 – డిసెంబర్ 1984 కంద్ర హోం శాఖమంత్రిబీ నవంబరు 1984 – ఫిబ్రవరి 1985 భారత ప్రణాళికా శాఖ మంత్రి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, జనవరి 1985 – సెప్టెంబరు 1985 కేంద్ర రక్షణ శాఖమంత్రి, సెప్టెంబరు 1985 – జూన్, 1988 కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిబీ జూలై 1986 – ఫిబ్రవరి 1988 కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖమంత్రిబీ జూన్ 1988 – డిసెంబర్ 1989 విదేశ వ్యవహారాల శాఖ మంత్రిబీ 1991 మే 29 – 1996 కాంగ్రెసు పార్టీ అధ్యక్షునిగాబీ జూన్ 1991 %–% 1996 మే 10 వరకు ప్రధానమంత్రిగా పని చేశారు. 71 సెప్టెంబర్ నుండి 73 జనవరి వరకు ముఖ్యమంత్రిగా ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. సీఎం పీఠం అధిష్టించగానే అసమ్మతి. ఈ విషయమై అధిష్టానంతో చర్చించేందుకు ఢిల్లీ – హైదరాబాదుల మధ్య తిరిగేందుకే ఆయనకు సమయం సరిపోయింది. పట్టణ భూ గరిష్ట చట్టాన్ని తెచ్చింది ఆయనే. ఆ తర్వాత ఆయన కార్యక్షేత్రం ఢిల్లీకి మారింది. ఏఐసిసి ప్రధాన కార్యదర్శిగా, మొదటిసారి హనుమకొండ నుండి లోకసభకు ఎన్నికైనారు. నంద్యాల ద్వారా ఉప ఎన్నికలలో, టిడిపి పోటీ లేకుండా ఐదు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలుపొంది, గిన్నిస్ రికార్డు సృష్టించి, పదవ లోకసభలో అడుగిడి, పలు శాఖల మంత్రిగా విధులు నిర్వర్తించారు. రాజీవ్ హత్య కారణంగా 1991 లో సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయకుండానే, దేశ 10వ ప్రధాన మంత్రి పదవి చేపట్టారు. భారత ఆర్థిక సంస్కరణలకు బీజం వేసి కుంటుతున్న వ్యవస్థను, తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకుని, "భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా" పేరొందిన మేధావి. ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం కోసం చేపట్టిన సంస్కరణలు, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, ఆర్థిక శాస్త్రవేత్త గా ఉన్న మన్మోహన్ సింగ్ ను, ప్రత్యేకించి పిలిచి, దేశ ఆర్థిక మంత్రిని చేయడం ఆయనకే చెల్లింది. దేశాన్ని బంగారం తాకట్టు పెట్టాల్సిన స్థితి నుండి, సూపర్ పవర్ గా తేర్చి దిద్దడానికి పునాది వేశారు. ఆర్థిక సంస్కరణల ద్వారా మార్కెట్ సరళీకరణ ఆర్థిక విధానాన్ని రూపొందించారు. సంస్కరణల 1992 లో నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ కంప్యూటర్ ఆధారిత వ్యాపార పద్ధతిని ప్రారంభించారు. పంజాబ్ తీవ్రవాదాన్ని అణచి వేసింది ఆయన ప్రభుత్వమే. కాశ్మీర్ తీవ్రవాదులు ప్రముఖులను అపహరించినప్పుడు, వారి డిమాండ్లను లెక్క పెట్టక బందీలను విడిపించిన ఘనత ఆయనదే. ఇజ్రాయెల్ తో దౌత్య సంబంధాలు, తీవ్రవాదానికి పాకిస్థాన్ ఇస్తున్న ప్రోత్సాహాన్ని బయటపెట్టి, ఆగ్నేయాసియా దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పివి ప్రభుత్వం సాధించిన విజయమే. 1998లో వాజపేయి ప్రభుత్వం జరిపిన అణుపరీక్షల కార్యక్రమాన్ని మొదలు పెట్టింది పీవీ ప్రభుత్వమే. ఆయన కాలంలోనే బాంబు తయారయింది. ఈ విషయాన్ని స్వయంగా వాజపేయే ప్రకటించారు. రాష్ట్ర విద్యా మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలల వ్యవస్థ, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా నవోదయ విద్యాలయాలకు రూపకర్త అయినారు. 1973లో సీఎంగా భూస్వామ్య వ్యవస్థ నిర్మూలనకు నడుం బిగించి, భూ గరిష్ట పరిమితి, పట్టణ పరిమితి చట్టాన్ని అమలు చేసిందీ పి.వి.నే. ప్రధానిగా ఆయన హయాంలో 1992 డిసెంబర్ 6 న అయోధ్యలో బాబరీ మసీదును కూలగొట్టిన సంఘటనలో పీవి వైఖరి వివాదాస్పదమైంది. ప్రధానిగా ఐదేళ్ళ పదవీకాలంలో అనేక అవినీతి ఆరోపణలను పివి ఎదుర్కొన్నారు. చివరి కేసులన్నీ వీగిపోయాయి. బహుభాషా పండితులు, 17 భాషలలో అలవోకగా మాట్లాడ గలిగిన మేధావి. 1940 లో తన సోదరులతో కలిసి కాకతీయ పత్రికలో ఎన్నో వ్యాసాలు రాశారు. 1948 నుండి 51 వరకు కాకతీయ పత్రిక "సంపాదకునిగా" పని చేశారు. కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విరచిత వేయి పడగలను, "సహస్ర ఫణ్" పేరుతో, హిందీ అనువాదం చేసి జ్ఞానపీఠ అవార్డు పొందారు. 1968–74 మధ్య తెలుగు సాహిత్య అకాడమీ చైర్మన్ గా ఉన్నారు. ఆయన రచనల్లో ప్రఖ్యాతి చెందినది "ఇన్సైడర్" అనే ఆత్మకథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాదమయింది. 1983 లో స్పానిష్ భాషలో ప్రసంగించి, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశంలో, క్యూబా అధ్యక్షులు ఫిడేల్ ను అబ్బుర పరిచిన గొప్పతనం ఆయనది. నిరాడంబరుడు, తన పిల్లలను సైతం ప్రధాని కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీ పరులు. చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి సొంత ఆస్తులను అమ్ముకున్న వ్యక్తి. నిజాం వ్యతిరేక పోరాట యుద్ధ తంత్ర నిపుణునిగా చివరకు స్వతంత్ర్య సముపార్జన దినం నాడు, 1947 ఆగస్టు 15 న కూడా అటవీ క్షేత్రంలో పోరాట క్రమంలోనే ఉన్న పోరాట యోధుడు. 2004 డిసెంబర్ 23 న తుది శ్వాస వదిలా రాయన. పి.వి. స్మృత్యర్థం హైదరాబాదులో భారత దేశంలోనే అతిపెద్ద ఫ్లై ఓవర్ కు పి.వి. నరసింహారావు ఎక్స్ప్రెస్ వే అని పేరుపెట్టారు. శంషాబాద్ విమానాశ్రయం ప్రయాణీకులను దృష్టిలో ఉంచుకొని దీనిని నిర్మించి, 19.10.2009 న ప్రారంభించారు. పివికి భారత రత్న అవార్డు ఇవ్వాలని సీఎం కేసిఆర్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తునే ఉన్నారు. శత జయంతి ఉత్సవాలను ఏడాదిపాటు నిర్వహించాలని కేసిఆర్ నిర్ణయించి, సీనియర్ నేత కేశవరావు అధ్యక్షతన కార్యాచరణ ప్రణాళిక సిద్దం చేసి, అనురించడం ద్వారా కేసిఆర్, తెలుగు జాతి మహోన్నత వ్యక్తికి తగిన గౌరవం ఇవ్వడం ముదావహం.

# బీమా చైతన్యం... భవితకు ఆత్మవిశ్వాసం

ప్రతి సంవత్సరం జూన్ 28న నేషనల్ ఇన్సూరెన్స్ అవేర్నెస్ డేను పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా బీమా రంగంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ ప్రత్యేక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో బీమా యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పడం, భవిష్యత్తు ఆర్థిక భద్రత కోసం బీమా అవసరాన్ని తెలియజేయడం. అనిశ్చితతలతో నిండిన ఆధునిక జీవన విధానంలో బీమా ఒక ఆర్థిక సాధనంగా కాకుండా, కుటుంబాన్ని కాపాడే రక్షణ కవచంగా, మనసుకు భరోసానిచ్చే ఆశాజ్యోతిగా మారింది. బీమా అనేది భవిష్యత్తులో సంభవించే నష్టాలను, ప్రమాదాలను ఎదుర్కొనడానికి ఆర్థిక భద్రతను కల్పించే విధానము. బీమా పాలసీ తీసుకున్న వ్యక్తి నిర్దిష్టమైన మొత్తం ప్రీమియంగా చెల్లిస్తే, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం బీమా సంస్థ ఆర్థిక పరిహారం అందిస్తుంది. ఇది వ్యక్తిగత స్థాయిలోనే కాదు, కుటుంబం, వ్యవసాయం, వాహనం, ఆస్తి వంటి అనేక రంగాల్లో రక్షణ కల్పిస్తుంది. ఒకవేళ ఆర్థిక నష్టం జరిగినా, అది వ్యక్తి జీవన ప్రమాణాన్ని పూర్తిగా కూల్చి వేయకుండా అడ్డుకుంటుంది. బీమాపై సరైన అవగాహన లేని ప్రజల శాతం భారత దేశంలో ఇంకా అధికంగానే ఉంది. కొందరికి ఇది అవసరం లేదనిపిస్తుంది, మరికొందరికి ఖర్చు లాగా అనిపిస్తుంది. కొంతమంది బీమా పాలసీ తీసుకున్నా, దాని ప్రయోజనాలు ఎలా పొందాలో తెలియదు. ఈ నేపథ్యంలో బీమా అవగాహన దినోత్సవం అత్యంత ప్రాధాన్యంతో కూడుకున్నదిగా నిలుస్తోంది. ఈ రోజును పురస్కరించుకుని ప్రజలకు బీమా రకాలు, వాటి ప్రయోజనాలు, ఎలా దరఖాస్తు చేసుకోవాలో, ఎలా నష్టపరిహారం పొందాలో వంటి అంశాలపై వివరంగా తెలియ జేయడం జరుగుతుంది. మన జీవితాల్లో అనేక అప్రమత్తతలు ఉండవలసిన అవసరం ఉంది. అనారోగ్యం, ప్రమాదం, పంట నష్టం, వాహన ప్రమాదం, ప్రకృతి విపత్తులు వంటి అనేక సంఘటనలు మనకు ఎదురవుతుంటాయి. ఇవి వచ్చినప్పుడు పెద్ద మొత్తంలో ఆర్థిక భారం ఎదురవుతుంది. అలాంటి సమయంలో బీమా ఉండటం వల్ల ఆ భారాన్ని స్వల్పంగా చేయవచ్చు. ఉదాహరణకు, ఓ చిన్న ఆరోగ్య సమస్యకు ఆసుపత్రి ఖర్చు లక్షల్లో చేరుతున్న తరుణంలో ఆరోగ్య బీమా ఉండటం ఎంతో

## కాకినాడలో వైఎస్సార్సీపీ విస్తృత స్థాయి సమావేశం



**కాకినాడ జూన్27 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ పట్టణంలోని సూర్య కళామందిర్‌లో జరిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఉభయగోదావరి జిల్లాల ప్రాంతీయ సమన్వయకర్త, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కురసాల కన్నబాబు, జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు, వంగ గీత, తోట నరసింహ, దవులూరి దొరబాబు, అనంతబాబు, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైఎస్సార్సీపీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు సమావేశంలో హాజరయ్యారు.ద

## పలు సమస్యలపై తన గళం వినిపించిన ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు




**బాపట్ల జూన్ 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కర్లపాలెం మండల పరిషత్ సమావేశం వేదికగా నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ సభ్యుడు తాండ్ర సాంబశివరావు పలు కీలక అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఆయన, మండల పరిధిలోని గోడౌన్ నుంచి విపరీతంగా వెలువడుతున్న ముక్కు పురుగుల కారణంగా స్థానిక గ్రామాలైన నల్లమోతువారిపాలెం, ఎంవి రాజుపాలెం, సత్యవతిపేట ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా సాయంత్రం 4 నుంచి 7 గంటల మధ్య జాతీయ రహదారిపై ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే గోడౌన్ నిర్వహకులతో చర్చించి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖపై మాట్లాడుతూ, అధికారులు సమన్వయంగా పని చేస్తే ధాన్యం కొనుగోలు సమస్యలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. నరేగా పనుల్లో ఇటీవల జరిగిన సోషల్ ఆడిట్ లో లేవనెత్తిన అంశాలపై చర్యలు తీసుకొని పథకాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. విద్యాశాఖపై వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో జరిగే కార్యక్రమాల సమాచారం స్థానిక ప్రజా ప్రతినిధులకు ముందుగా తెలియజేస్తే అభివృద్ధికి తోడ్పడతారన్నారు. గృహ నిర్మాణ పథకాలపై గ్రామస్థాయిలో ప్రచారం పెంచితే పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఇంకా, మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావలసిన అధికారులు గైర్హాజరయ్యే పరిస్థితిని తీవ్రంగా పరిగణించి వారిపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ, అధికారులను ఎంపీటీసీ తాండ్ర డిమాండ్ చేశారు. సమావేశంలో ఎండీఏ ఓ అడ్డూరి శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ రజనీతో పాటు ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలతోనే అభివృద్ధి సాధ్యం:

**సీఎం చంద్రబాబు**

**ఏఐ సాయంతో జీరో క్రైమ్ దిశగా టెక్నాలజీ కీలకం**



**గుంటూరు జూన్ 27 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** రాష్ట్రాన్ని నేర రహితంగా తీర్చిదిద్దేందుకు టెక్నాలజీని సమర్థంగా వినియోగించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శాంతి భద్రతలు ఉంటేనే పెట్టుబడులు వస్తాయని, అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు.ఏఐ ఫర్ ఏపీ పోలీస్ – హ్యాకథాన్ – 2025 కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, పోలీసు విభాగం టెక్నాలజీతో వేగవంతమైన దర్యాప్తు చేయడాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. ఏఐ సాయంతో ఎలా నేరాలను ఛేదించవచ్చో ఉదాహరణగా వివేకానంద రెడ్డి హత్య కేసును ప్రస్తావిస్తూ, ఆ కేసు ఛేదనలో టెక్నాలజీ పాత్రను గుర్తు చేశారు.ఈ హ్యాకథాన్‌ను ఏపీ పోలీస్ శాఖ, అమెరికాలోని ప్రముఖ 4 సైట్ ఏఐ సంస్థల సహకారంతో నిర్వహించింది. పోలీసు విభాగాన్ని నూతన సాంకేతిక పరిజ్ఞానం దిశగా తీసుకెళ్లే లక్ష్యంతో హ్యాకథాన్ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు

## ఎంపీడీవో ను మర్యాద పూర్వకంగా కలిసిన టిడిపినాయకులు



**తాళ్లపూడి ,జూన్27, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి నూతన ఎంపీడీవో గా నియమితులైనవేణుగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల తెలుగుదేశం నాయకులు ఈ సందర్భంగా పెద్దేవం గ్రామంలో పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న సుగంది చెరువు గుర్రపుడెక్క తో పూడిపోయి దుర్గంధం వెదజల్లుతూ దోమలు ప్రబలి ప్రజలు అంటు రోగాల బారిన పడుతున్నారని, ఎంపీడీవో కు తెలియజేశామన్నారు. రెండు మూడు రోజుల్లో చెరువును పరిశీలించి సమస్యను త్వరలోనే పరిష్కరించేలా చూస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు తిగిరిపల్లి.గోపి,క్లస్టర్ ఇన్ ఛార్జ్ సిద్దా.దుర్గారావు, మల్లిపూడి హనుమంతరావు, మల్లిపూడి బాపూజీ రావు, కొడమంచిలి ప్రకాశం తదితరులు ఉన్నారు.

# పామిడిలో జనసేనకు బలమైన నేతగా ఎదుగుతున్న కత్రిమల సుబ్బు...

పాత్రికేయ రంగం నుంచి ప్రజానేతగా
మారుతున్న ప్రజాప్రియుడు




**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు జిల్లా బ్యూరో** సుదీర్ఘకాలంగా పామిడి మండలంలో జర్నలిజం రంగంలో ప్రజల తరఫున గళమెత్తిన సీనియర్ పాత్రికేయుడు కత్రిమల సుబ్బు ఇప్పుడు జనసేన రాజకీయ వేదికపై కొత్త శక్తిగా అవతరించారు. జనసేనలోకి ప్రవేశించినప్పటి నుంచే పార్టీ విధానాలను నమ్మకంగా అనుసరిస్తూ, పార్టీ కార్యకలాపాలలో అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజల్లో మక్కువ కలిగించేలా తన సేవలతో చురుగ్గా మారిపోయారు. ప్రస్తుతం జనసేన పార్టీ పామిడి మండల కన్వీనర్ పదవి కోసం జరిగే పోటీలో కత్రిమల సుబ్బు పేరు ప్రతిష్టాత్మకంగా చర్చకు వస్తోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, సుబ్బుకు కార్యకర్తల నుండి, యువజన మద్దతు విశేషంగా పెరుగుతోంది. పామిడి ప్రాంతంలో జనసేనకు దీర్ఘకాలిక పునాదులు వేసేందుకు అవసరమైన నిబద్ధత, సామాజిక స్పృహ, ప్రజల్లో నమ్మకం ఇవన్నీ కత్రిమల సుబ్బు లో ఉన్నాయని జనసైనికుల అభిప్రాయం.సమీక్షిస్తే, గత కొన్ని నెలలుగా పామిడి మండలంలోని గ్రామాలన్నింటిలో పార్టీ గుర్తింపు పెంచేలా సుబ్బు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు ప్రజల్లో చైతన్యాన్ని రేకెత్తించాయి. యువతను ప్రేరేపిస్తూ, మైనారిటీలను పార్టీ వైపు లాగుతూ, అన్ని వర్గాలతో మమేకమవుతూ పనిచేస్తున్నారు. "కత్రిమల సుబ్బు పాత్రికేయుడిగా ప్రజల మనస్సుల్లో చోటు చేసుకున్నారు. ఇప్పుడు నాయకుడిగా ప్రజల ముందుండే సామర్థ్యం ఉన్నది. ఆయన నేతృత్వం సాధించినట్లయితే, పామిడిలో జనసేనకు కొత్త ఒరవడి మొదలవుతుంది" అని స్థానిక నాయకులు అంటున్నారు. పామిడి మండలంలో పార్టీకి బలం పెరగాలంటే, నిబద్ధత గల, ప్రజలకు చేరువైన, రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు అవసరం. అలాంటి అన్ని అర్హతలు కత్రిమల సుబ్బు లో ఉన్నాయని కార్యకర్తల నమ్మకం. ఆయన కన్వీనర్ బాధ్యతలు చేపడితే, పార్టీలో స్పష్టమైన మార్పు వస్తుందని విశ్వాసం వ్యక్తమవుతోంది.

# స్విమ్స్ కార్మికులకు శానిటేషన్ పేరును తొలగించి, జీతాలు పెంచాలి

వారి సమస్యలు పరిష్కరించాలి. సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ డిమాండ్. రిలే నిరాహార దీక్షలకు రెండవరోజు నాయకతం వహించిన మహిళలు వారికి పూలమాలలు వేసిన సీఐటీయూ నేతలు ఆర్ లక్ష్మి, పి బుజ్జి




**జూన్ 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్విమ్స్ కార్మిక సమస్యలు పరిష్కరించాలని గత రెండున్నరలుగా ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఈనెల నాలుగవ తేదీ డైరెక్టర్ కు, టీటీడీ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని, మూడుసార్లు లేబర్ అధికారులతో చర్చలు జరిగిన సమస్య పరిష్కారం కాకపోవడంతో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది. రిలే నిరాహార దీక్షలు నేడు సిమ్స్ లో పనిచేస్తున్న మహిళలు జయమ్మ, ఎల్ సరస్వతి, కే అరుణ, గౌరీ, ఎస్ సుజాత, బృందా, సుభాషిని, ఉష, నాగభూషణమ్మ దీక్షలో కూర్చోవడం. వీరికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించిన సిఐటియు నేతలు ఆర్ లక్ష్మి, పి బుజ్జి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ జర్నలిస్టు రాఘవ శర్మ మాట్లాడుతూ స్విమ్స్ యాజమాన్యం కార్మికుల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరి మార్చుకోవాలని కార్మికులు ఆవేదన చెందుతున్న యాజమాన్యం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించడం సరైన విధానం కాదని అన్నారు. దళితులు బలహీన వర్గాలు మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నాయి కార్మికుల పట్ల తీవ్ర వివక్షతను ప్రదర్శిస్తూ మనుషులుగా కూడా చూడకపోవడం దారుణమని అన్నారు. ఏడాది కిందట స్వయంగా డైరెక్టర్ గారి సమక్షంలో చర్చలు జరిపి రాతపూర్వకంగా ఒప్పందాలు చేసుకున్న వారు ఇచ్చిన హామీని కూడా అమలు చేయకపోవడం సరైన విధానం కాదన్నారు. మురళి ఉండడు. ముందర రాతపూర్వకంగా ఇచ్చిన ఒప్పందాలు కూడా అమలు చేయకపోవడం వల్లనే కార్మికులు ఆందోళన బాటలో ఉన్నారని విజ్ఞులైన ప్రజలు ఉన్నతాధికారులు గుర్తించి ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి నెల 18 నుంచే సమ్మెలోకి కార్మికు వెళ్లాల్సి ఉండగా ఆసుపత్రి అత్యవసర విభాగం రోగుల ఇబ్బంది కలుగుతుంది అన్న కారణంతో సిఐటియు నాయకులు లేబర్ అధికారుల సూచన మేరకు సమ్మెను వాయిదా వేయడం జరిగిందని ఏడాది కాలం మాటలు చెబుతూ నమ్మించి మోసం చేస్తున్న యాజమాన్యం ఎప్పటికైనా స్పందించాలని లేనిపక్షంలో తిరుపతిలో ఉన్నటువంటి పౌర సమాజం కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాడుతున్న కార్మికుల పాటు నిలబడి ఈ ఆందోళన తీవ్రతరం చేస్తామని ఆ పరిస్థితి తెచ్చుకోకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ కార్మికుల వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్, హాకర్స్ నగర కార్యదర్శి కి బుజ్జి, సిఐటియు నగర ఉపాధ్యక్షులు పి చిన్న, స్విమ్స్ కార్మికులు జి రవి, వి సూరిబాబు, మారి ముత్తు, భాష, గోపి, వేలు కోటయ్య మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒరిస్సా చైర్ ఆధ్వర్యంలో ఘనంగా జగన్నాథ రథయాత్ర



**జూన్ 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని ఒడిస్సా చైర్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీజగన్నాథ కల్చర్ అండ్ చైతన్య ఫిలాసఫీ రీసెర్చ్ సెంటర్ నందు సాయంత్రం 3.00 గం నుండి శ్రీజగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా తిరుపతి ఇస్కాన్ మందిరం వైస్-ప్రెసిడెంట్ రూపేశ్వర్ చైతన్య ప్రభు విచ్చేసి రథయాత్ర మహత్యాన్ని వర్ణించడం జరిగినది. శ్రీ జగన్నాథుని కృప విశ్వవిద్యాలయంపై మరియు భక్తులపై సర్వదా ఉండాలని ఆస్వామిని ప్రార్థించడం జరిగినది. అనంతరం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కడియం వెంకట నారాయణరావు ఉత్సవమూర్తులని స్వయంగా మోసుకుని వచ్చి ఆ జగన్నాథుని రథంపై పెట్టడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం భారతీయ సంస్కృతిని, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని భావితరాలకు అందిస్తూ సంస్కృత భాషను అందరికి చేరువచేస్తుందని వివరించారు. ఆ జగన్నాథుని ఆశీస్సులు విశ్వవిద్యాలయంపైన, ఆంధ్రరాష్ట్రంపైన, భారతదేశంపైన సర్వదా ఉండాలని, విద్యార్థులందరూ బాగా చదువుకుని ముందుకు సాగాలని సూచించారు. అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత శుక్ల శ్రీజగన్నాథ రథయాత్ర గొప్పతనాన్ని అందరికీ తెలియజేశారు. విద్యార్థులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలను పొందాలని సూచించారు. అనంతరం స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ జగన్నాథుని రథయాత్ర ఔన్నత్యాన్ని వివరించారు. అనంతరం వి.సి. జి.సీతామహాలక్ష్మి ఆ దేవాదిదేవుని శ్రీజగన్నాథుని ఆశీస్సులు మనందరిపై, ప్రత్యేకంగా విశ్వవిద్యాలయంపై ఉండాలని స్వామివారిని వేడుకొనడం జరిగినది. అనంతరం ఒడిస్సా చైర్ డైరెక్టర్ డా.జ్ఞానరంజన పండా మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని ఈ జగన్నాథ రీసెర్చ్ సెంటర్ నందు ప్రత్యేకించి జగన్నాథ సంస్కృతిని విద్యార్థులకు బోధిస్తున్నామని, చైతన్య ఫిలాసఫీ ద్వారా జగన్నాథుని వైశిష్ట్యం విద్యార్థులు మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నారని తెలియజేశారు. పూరీలో జరిగే రథయాత్రలాగానే ఇక్కడ కూడా శ్రీజగన్నాథ రథయాత్ర చేస్తున్నామని తెలియజేశారు. ఈ రథయాత్ర తిరుపతి పురవీథులలో విశ్వవిద్యాలయం జగన్నాథ మందిరం నుండి మున్సిపల్ ఆఫీస్, గాంధీరోడ్, బాలాజీ కాలనీ మీదుగా విశ్వవిద్యాలయంలో జరుగుతుందని, ఆ స్వామివారి ఆశీస్సులు అందరికీ అందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఫినాన్స్ ఆఫీసర్ ప్రొ.రాధాగోవింద త్రిపాఠి, ఒడిస్సా చైర్ అడ్వైజర్ ప్రొ.జి.శంకరనారాయణ, చీఫ్-వార్డెన్ ప్రొ.పి.వెంకటరావు, ఎ.పి.ఆర్.ఓ డా.కె.కుమార్, ఫిజికల్ డైరెక్టర్ .వి.సేతురామ్ విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది.

## తాసిల్దార్ షర్మిలాను కలిసిన జనసైనికులు



**ప్రజా జ్యోతి విలేకర్ సుబ్బు జిల్లా బ్యూరో** పామిడి తాసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి తాసిల్దార్ షర్మిలను గురువారం జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశాను అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పామిడి మండలంలో గతంలో చాలామంది తాసిల్దారు బదిలీలపై వెళ్లారు గతంలో పనిచేసిన వారు మద్దతు తరగతి కుటుంబాలకు న్యాయం చేయలేదని ఆరోపణలు ఉన్నాయి ఇప్పుడైనా మీరు మధ్యతరగతి కుటుంబాలపై ఏం చేసే విధంగా చూడాలనారు అనంతరం తాసిల్దారు మాట్లాడుతూ నా దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్య అందరికీ పరిష్కరించి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జగదీష్ పార్టీ నాయకులు వడ్డే రాము,కత్రిమల సుబ్బు,సంయుక్త కార్యదర్శి లాలు, లాయర్ సతీష్,సూర్య సిద్ధ, రవి, కాజా, మాబు తదితరులు పాల్గొన్నారు

## శాప్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన...
## కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం అన్వేషణ న్యూస్ జూన్ 27** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఆధ్వర్యంలో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ క్రీడా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి, ఎంపీ కేశినేని చిన్ని, ఆర్టీసీ చైర్మన్ దన్ను దొర, మాజీమంత్రి నక్క ఆనందబాబు, పాల్గొన్నారు. అనంతరం క్రీడల శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి శాప్ డైరెక్టర్ గా నియమితులైన కొవ్వాసు జగదీశ్వరి చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఆమె ప్రతిజ్ఞ చేశారు. అనంతరం శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను తగిన ప్రోత్సాహం అందించి వారిని అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని శాప్ డైరెక్టర్ జగదీశ్వరి అన్నారు. అనంతరం క్రీడల శాఖ మంత్రి ఎంపీ లను శాప్ డైరెక్టర్ ని గజమాలతో, పూలమాలతో మరియు సాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అభిమానులు కార్యకర్తలు ప్రజలు కుటుంబీకులు పాల్గొన్నారు.

## పామిడి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ దినోత్సవ ర్యాలీ



**జూన్ 27 ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి రూలర్** అనంతపురం జిల్లా పామిడి పట్టణం నందు అంతర్జాతీయ యాంటీ డ్రగ్స్ దినోత్సవం సందర్భంగా పామిడి సర్కిల్ ఇన్స్పెక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో ఈరోజు పామిడి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పామిడి సీఐ యుగంధర్ మరియు పామిడి మండల తాసిల్దార్ షర్మిల, ఎంపీడీవో తేజోస్న, గుత్తి ఎక్సైజ్ సీఐ ఉమాదేవి మరియు పామిడి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సుభద్ర, పిడి రామకృష్ణ, మండల విద్యాశాఖ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది, కళాశాల సిబ్బంది, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది, మరియు ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## జై జగన్నాథ్

వైభవంగా జగన్నాథుని రథోత్సవం
స్వామివారిని దర్శించుకున్న భక్తులు
జగన్నాథుని నామస్మరణతో మారుమ్రోగిన పురవీధులు



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** విశ్వ విఖ్యాత జగన్నాథుని రథోత్సవం పొందూరు మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథ ఆచార్యులు సుభద్ర ,బలరామ సహిత జగన్నాథ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి విశేషంగా పూజలు చేశారు. అనంతరం జగన్నాథుని తిరువీధి రథాన్ని ప్రత్యేకంగా పూలతో అత్యంత సుందరంగా అలంకరించారు. సాయంత్రం సమయాన జగన్నాథుని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన నూతన రథం పై తిరువీధి ఉత్సవాన్ని ప్రారంభించారు. మేళ తాళాలు,డప్పు వాయిద్యాల మధ్య వైభవంగా తిరువీధి ఉత్సవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి దర్శనం చేసుకుని తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్నారు. జై జగన్నాథ్ అంటూ జగన్నాథుని నామస్మరణ తో పురవీధులన్ని కిటకిటలాడాయి. లలితా గ్రూప్ సభ్యులు తిరువీధుల్లో భాగంగా విష్ణు సహస్ర పారాయణం చేశారు. నేటి నుండి మొదలైన ఈ రథా యాత్ర ఉత్సవం జులై 6 వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా అర్చకులు జగన్నాథ ఆచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి శ్రీనివాస రావు , అనకాపల్లి గోపి ,అనకాపల్లి శివ కుమార్,రిటైర్డు ఉపాధ్యాయులు బొడ్డేపల్లి జనార్దన, కోరుకొండ విజయకుమార్,పురోహితులు పొందూరు గోపాల కృష్ణాచార్యులు, బంకుపల్లి శ్రీనివాస రావు,జాడ కన్నబాబు ,రాంబిల్లి శ్రీను ,పాత్రికేయులు రాయిపిల్లి రాంబాబు ,గుడ్ల ప్రదీప్ ,ప్రజలు పాల్గొన్నారు.

# పోలవరం కాలువకు మా భూములు ఇచ్చేది లేదు

పోరాట కమిటీ కన్వీనర్ జగన్



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట మండలం వీరనారాయణం శుక్రవారం సచివాలయంలో ఉత్తరాంధ్ర సుదల స్రవంతి కాలువ భూసేకరణకు భూ సేకరణకు వచ్చిన డిప్యూటీ కలెక్టర్ ఎమ్మెస్ కళావతిని, ఇతర భూసేకరణ సిబ్బందిని సుజల స్రవంతి పోరాట కమిటీ కన్వీనర్, మరియు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చల్లా జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలోచల్లా జగన్ తొ పాటు నిర్వాసితులు మాట్లాడుతూ వీరనారాయణ నిర్వాసితులు మా భూములు ఇచ్చేది లేదని తగేసి చెప్పి భూసేకరణకు వచ్చిన అధికారులను పంపించేశారు ఎకరాకు 1250000 ప్రభుత్వం ఇస్తుందని నిర్వాహస్తులందరూ ఆగ్రహం చెంది మా గ్రామంలో ఎకరాకు 50 నుంచి 70 లక్షల బహిరంగ మార్కెట్ ధర ఉందని మీరిచ్చిన 12.5 లక్షలతో 10 సెంట్లు కూడా రాదని మేము భూములు ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు, కాలువ తప్పనిసరి అయితే మా భూమి కి బదులు ఎక్కడైనా ప్రత్యేకమైన ఇవ్వాలని డిమాండ్ చేశారు అంతవరకు భూములు ఇచ్చేది లేదని సచివాలయంలో పెట్టిన సమయాసం నుంచి అందరూ లేచి వెళ్లిపోయారు సేకరణకు వచ్చిన అధికారులు భూసేకరణ విధివిధానాలు చెప్పేందుకు ప్రయత్నించగా అవన్నీ మాకు అక్కరలేదని మాకు బహిరంగ మార్కెట్ ధర ఇవ్వాలని కోరారు, ఈ సందర్భంగా సుదల స్రవంతి పోరాట కమిటీ కన్వీనర్ చల్లా జగన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితమే అన్ని గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని ఆ గ్రామసభలో చేసిన తీర్మానాలు ఏం చేశారని నిలదీశారు కాలువ కోసం భూమి సహకరించాల్సి వచ్చినప్పుడు ఒక్కొక్క గ్రామంలో మాట్లాడటం కాలువ పరిధిలో ఉన్న 58 గ్రామాల నిర్వాసితులతో కలెక్టర్ మాట్లాడి ఆ గ్రామంలో ఉన్న బహిరంగ మార్కెట్ ధర అయినా ఇవ్వాలని , లేదా భూమికి బదులు భూమి ఇవ్వాలని కోరారు ఈ ఆందోళనలో ముమ్ములూరి సత్యనారాయణ, ముమ్ములూరి సోంబాబు, మెరపల పురుషోత్తమ నాయుడు ముమ్ములూరి రవి బీల సిన్నమ్ములు ముమ్ములూరు వెంకట్రావు, అవగడ్డ తమ్మ నాయుడు, చల్లా చంద్రరావు రావాడ గోవిందరావు, జాగ్రత్త రామారావు తదితరులు పాల్గొన్నారు

# నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిపాలన అంతా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ కి మించిన పాలన:

బి.సురేష్
కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఫాసిస్ట్ నియంతృత్వ విధానాలకు అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడుదాం:సిపిఐ ఎంఎల్



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు దీనిని ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా పాటిద్దాం, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఫాసిస్ట్ నియంతృత్వ విధానాలకు అప్రకటిత ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడుదాం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి సురేష్ అన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో ఎమర్జెన్సీ కి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా దీన్ని ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా పాటించా లని సదస్సును నిర్వహించి మాట్లాడడం జరిగినది.ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులు గా డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి వ్యవహరించి నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ 1971 సంవత్స రంలో లోక్ సభకు జరిగిన ఎన్నికలలో ఇందిరా గాంధీ రాయబరేలీ నియోజకవర్గం నుండి ఎన్నికైన పార్లమెంటు సీటు రిగ్గింగ్ ద్వారా గెలిచింద ని అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో తన అధికారాన్ని కోల్పోతానని అసాధారణ పద్ధతిలో జూన్ 25 1975 సంవత్సరమున ఎమర్జెన్సీని ప్రకటించి 170 మంది పార్లమెంటు రాజ్యసభ సభ్యులను,రెండు లక్షల మంది ప్రతిపక్ష పార్టీ నాయకులను రాత్రికి రాత్రే జైల్లో బంధించడం జరిగినది.కమ్యూనిస్టు విప్లవ కారులను అనేకమందిని బూటకపు ఎన్కౌంటర్లతో హత్య చేయడం జరిగినది. దాదాపుగా రెండు సంవత్స రాలు దేశంలో పత్రికా స్వేచ్ఛ సభ స్వేచ్ఛ భావ ప్రకటన స్వేచ్ఛను పౌర హక్కుల మీద తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి అణిచివేయడం జరిగినది.ఈ అణిచివేతలో పోలీసులను మిలటరీని ఉపయోగించడం జరిగినది.అయితే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిపాలన అంతా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ కి మించి పత్రికా స్వేచ్ఛ భావ ప్రకటన స్వేచ్ఛ పౌర హక్కుల మీద తీవ్ర అణిచివేతను ప్రయోగిస్తు న్నారు.మోడీ ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రజాస్వామిక వాదులను ఊపా చట్టం కింద నిర్బంధించి జైలలో బంధించడం జరుగుతున్నది. పహల్గం ఘటన జరిగిన తర్వాత దేశంలో ఒక మతం వర్గం వారిని టార్గెట్ చేసి మెజార్టీ మతం వర్గం వారిని తమ వైపుకు తిప్పుకొని మైనా ర్టీ మతస్తుల మీద విద్వేషాన్ని చిమ్ముతూ దాడులు చేయించ డం జరిగినది.కార్మిక కర్షక ఉద్యమాలను తీవ్రంగా అణిచివేయడం జరిగినది. అనేకమంది ప్రాణాలు కోల్పో తున్న వారికి సంబంధించిన సమస్యల పైన స్పందించడం లేదు.సిబిఐ, ఈడి,ఎన్ఐఏ, ఆర్బిఐ,రక్షణశాఖ,ఎన్నికల కమిషన్,న్యాయశాఖ తన పార్టీ అవసరాలకు ఉపయోగిం చుకుంటూ ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించి ఇబ్బంది కలిగించి వారి మీద అక్రమ కేసులు బనాయించడం జరుగుతోందని,దండకారణ్యం ప్రాంతంలో ఆదివాసులను, మావోయిస్టులను మిలిటరీ ఉపయోగించి వారిని హత్యలు చేయించడం జరుగుతున్నది. గుజరాత్ మారణకాండ, మణిపూర్ మారణకాండలో వేలాది మంది ప్రాణాలు ఆస్తులు కోల్పోయి అనేక కుటుంబాలు రోడ్డు పాలు కావడం జరిగినది. మోడీ షా పూర్తిగా కార్పొరేట్ కంపెనీలకు, బహుళ జాతి కంపెనీలకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ తన ఫ్యాసిస్ట్ నియంతృ త్వ అప్రకటిత ఎమర్జెన్సీ ని దేశంలో కొనసాగించడం జరుగుతున్నది.దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు వస్తు న్న వాటిని అనిచి వేస్తూనే ప్రజా పరిపాలన అందిస్తున్నా నని ప్రపంచానికి మోడీ గొప్ప ప్రచారం చేసుకుంటున్నారు. మోడీ ఫాసిస్ట్ నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఆందోళన కార్యక్రమా లలో ప్రజలందరూ పాల్గొనా లని పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్,సత్తార్, రామాంజనేయులు, రామ్ దాస్,ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు షేక్షావలి,భాష,గోపి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో పేదలకు ఆర్థిక తోడ్పాటు

మాజీ ఎంపీపీ కూన ప్రమీల



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులతో భాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక తోడ్పాటు లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే ,రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ సతీమణి ,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. పొందూరు మండలం కేశవదాసు పురం గ్రామానికి చెందిన నాగవరపు రాజేష్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిది నుండి రూ. 1,09,200 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా ఎంతో మంది పేదలకు ఆర్థిక మేలు చేకూరుతుందన్నారు. వ్యాధులతో భాధపడే పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎమ్మెల్యే కూన రవికుమార్ నియోజకవర్గం లో ఎంతో మందికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు గాడు నారాయణ రావు , వీర వరపు గోవింద రావు , కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ సేవలను గుర్తింపుగా

రెడ్ క్రాస్ సొసైటీ వారిచే ఘనంగా అవార్డు ప్రధానోత్సవం

**ఆమదాలవలస ,జ్యోతి న్యూస్:** ఆమదాలవలస పూజారిపేట కు చెందిన చిగురుపల్లి వెంకటేష్(చిన్ను ) కృత్విక్ ఫౌండేషన్ సేవలను గుర్తించి రెడ్ క్రాస్ సొసైటీ వారిచే అవార్డు ప్రధానోత్సవం వైభవంగా జరిగింది..ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆంధ్రప్రదేశ్ సర్వసభ్య సమావేశం అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ వారిచే అవార్డు ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు ,సెక్రటరీ కె దుర్గ శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత వెంకటేష్ కు పలువురు ప్రశంసలు తెలియజేశారు.




## ఘనంగా జగన్నాథ స్వామి రథోత్సవం



**ఆమదాలవలస , జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో గాంధీ విగ్రహానికి సమీపంలో ఉన్న శ్రీ జగన్నాథ స్వామి రథోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన రథం పై ఉత్సవ విగ్రహాలను ఉంచి తిరువీధి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ తిరువీధి కార్యక్రమంలో కంద్ర పేట పురజనులు ,మార్కెట్ వర్తక సంఘ రాజకీయ నాయకులు కలిసికట్టుగా తిరువీధి ఉత్సవాన్ని జరిపించారు. జై జగన్నాథ్ అంటూ జగన్నాథుని నామస్మరణ తో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్ అన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణ , గాంధీ మండల రఘు మని , జలుమూరు వేంకటేశ్వర రావు , బగాది భాస్కర రావు , చింతాడ వెంకటరమణ సత్యసాయి భక్తులు ప్రహల్లాద రావు ,మాష్టర్ కరుకువలస రవి,బాబ్జీ పాల్గొన్నారు.

## బాపట్లలో గాయత్రి పెట్రో పవర్ ప్రారంభం



**బాపట్ల జూన్ 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం రోడ్డులో, ఎఫ్‌సీఐ గోడౌన్ల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి పెట్రో పవర్ పెట్రోల్ బంక్ ను శనివారం ఘనంగా ప్రారంభించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు వేగేశన రాకేష్ వర్మ ఆధ్వర్యంలో ఈ బంక్ ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు హాజరై, పంపు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభించిన ఈ పెట్రోల్ బంక్ స్థానికులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలనే ఆశయంతో ఏర్పాటు చేసేమని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ గ్లోరియా, ఎం.ఆర్.ఓ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు బాపట్ల,ఏపూరి భూపతిరావు, కర్లపాలెం అఫ్జల్ పిట్టలవానిపాలెం పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా ఆషాడ మొదటి శుక్రవారం పూజలు...



**జూన్ 27 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సేవా సమాజం నందు ఆషాఢ మొదటి శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి మరియు మహిళా కిరణాల తరుపున శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి గోరింటాకుతో పూజ మరియు అలంకారం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి నిత్యానదాన సేవా సమాజం కార్యవర్గ సభ్యులు మరియు మహిళలు ఇందిర, సరళాకృష్ణ, రమ్య, అపర్ణ, ప్రతిమ, సూర్యకుమారి, స్వర్ణలత,పావని, కళ్యాణి, శ్రావణి, అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన గుంతకల్లు నియోజకవర్గం హెచ్ఎంటీవీ దుర్గాప్రసాద్ రెడ్డి



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** ఏపీ రాష్ట్ర ఏపీయూడబ్ల్యూజే 36 వ పరిష్కరించుకుని నూతన కార్యవర్గంలో రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా ఐవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా కంచల జయరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మూడు రోజులుగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరిగాయి.ఈ సందర్భంగా నూతన కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది అందులో భాగంగానే అనంతపురం జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్ సారధ్యంలో ఏపీయూడబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గంలో అనంతపురం జిల్లా నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గుంతకల్లు నియోజకవర్గం హెచ్ఎంటీవీ దుర్గాప్రసాద్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ రెడ్డికి పలువురు విలేకరులు హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపిడిఓ కృష్ణమోహన్.

శిక్షణ ద్వారా నైపుణ్యం పెంపొందించు కోవాలనిమహిళలకు సలహా సూచనలు ఇచ్చిన ఎంపిడిఓ.

**పోడూరు /ఆచంట జూన్ 27,ప్రజాజ్యోతి** న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం కమ్యూనిటీ హాల్ లో బి సి కార్పోరేషన్ ద్వారా మహిళలకు నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ శిక్షణ ద్వారా నైపుణ్యం పెంపుపొం దించుకుని తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా లేటెస్ట్ డిజైన్, నాణ్యత తో కూడిన డ్రెస్ మేకింగ్ వంటి వాటి ద్వారా ఆదాయం పెంచుకోవాలని మహిళలకు సూచనలు సలహాలు ఇచ్చారు.శిక్షణ పొందే వారికి కల్పిస్తున్న సదుపాయాలు పై ఆరా తీశారు. ఆచంట వేమవరం నుండి వచ్చే వారు ప్రయాణ ఖర్చులు కోసం అడుగగా ఉన్నత అధికారులు దృష్టి కి తీసుకువెళ్ళి త్వరలో సానుకూల నిర్ణయం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్గనైజర్ సాయి రాం శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# గుంతకల్లు టిడిపి పట్టణ అధ్యక్షులుగా ముక్కన్నగారి గుణశేఖర్

**మండల అధ్యక్షులుగా బండారు రామన్న చౌదరి**

**గుంతకల్లు నియోజకవర్గం టిడిపి సంస్థాగత కమిటీలు ఎన్నిక**



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** శుక్రవారం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అధ్యక్షతన తన కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుంతకల్లు నియోజకవర్గం అబ్జర్వ్ కె. తిమ్మయ్య చౌదరి, ఎలక్షన్ అబ్జర్వ్ టి. తులసి రెడ్డి, మరియు ఎలక్షన్ అబ్జర్వర్ పర్వీన్ భాను, గుత్తి మండలం అబ్జర్వర్ చిత్రచేడు విశాలాక్షి, గుత్తి పట్టణ అడ్వైజర్ గంజి నాగరాజు, గుంతకల్లు మండలం అబ్జర్వర్ పర్వతనేని శ్రీధర్ బాబు, గుంతకల్లు పట్టణ అబ్జర్వర్ ఆవుల కృష్ణ, పామిడి మండలం అబ్జర్వర్ కొండాపురం కేశవరెడ్డి, పామిడి పట్టణ అబ్జర్వర్ సుదర్శన్ నాయుడు పాల్గొని గుంతకల్లు నియోజకవర్గం లోని గుంతకల్లు,గుత్తి,పామిడి పట్టణ మరియు రూరల్ కమిటీ అధ్యక్షులను,ప్రధాన కార్యదర్శులను తెలుగుదేశం పార్టీ సంస్థాగత కమిటీలను ఎన్నిక చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులుగా ముక్కన్నగారి గుణశేఖర్, తెలుగుదేశం పార్టీ గుంతకల్లు మండలం అధ్యక్షులుగా బండారు రామన్న చౌదరి, టిడిపి గుత్తి పట్టణ అధ్యక్షులుగా ఎం.కే. చౌదరి, టిడిపి గుత్తి మండల అధ్యక్షులుగా ఎస్.బద్రి బలి, టిడిపి పామిడి పట్టణ అధ్యక్షులుగా బొమ్మ మోహన్ కృష్ణ, టిడిపి పామిడి మండల అధ్యక్షులుగా పి.సురేష్ రెడ్డి లను నియమించడం జరిగింది. అలాగే టిడిపి గుంతకల్లు పట్టణ ప్రధాన కార్యదర్శిగా పజులూర్ రెహమాన్, టిడిపి గుంతకల్లు మండలము ప్రధాన కార్యదర్శిగా యస్. శోభన్ బాబు, టిడిపి గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శిగా ప్రసాద్, టిడిపి గుత్తి మండలం ప్రధాన కార్యదర్శిగా పల్ల సాంబశివ య్య, టిడిపి పామిడి పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాము, టిడిపి పామిడి మండలం ప్రధాన కార్యదర్శి పి.రామంజి నాయక్ ఎన్నికొచ్చేసినట్లు అబ్జర్వర్ లు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పార్టీ ఆదేశాల మేరకు మరియు స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనలు మేరకు పార్టీ కోసం తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను, పార్టీ కుటుంబ సభ్యులను కలుపుకొని పార్టీ అధిష్టానం సూచనల వరకు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని, పార్టీ ఆదేశించిన ప్రతి కార్యక్రమాన్ని, సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చూడాలని,రానున్న స్థానిక ఎన్నికలలో టిడిపి అభ్యర్థులను ఘన విజయం సాధించే విధంగా పనిచేయా లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లాయర్ ప్రతాప్,తలారి మస్తానప్ప, నందీశ్వర్,చిప్పగిరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతిరెడ్డి కలిసిన సోషల్ మీడియా గుంతకల్లు పట్టణ నూతన కమిటీ నాయకులు



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామారెడ్డి కార్యాలయం నందు వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షు రాలు వై.నైరుతి రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా నూతన కమిటీ నాయకులు.కమిటీ లో అవకాశం కల్పించినందుకు మాజీ శాసనసభ్యులు, సమన్వయకర్త వై.వెంకటరామి రెడ్డికి మరియు వై.నైరుతి రెడ్డికి సోషల్ మీడియా నూతన కమిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వై.నైరుతిరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ లో అత్యంత కీలకమైన విభాగం సోషల్ మీడియా అని ఎవరికి భయపడకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకా లను మరియు నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీ అందరి పై ఉందని..అలాగే మన మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచిని, అభివృద్ధిని ప్రస్తుతం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్ళాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.అందరం కలిసి కష్టపడి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి గా మరియు మన వై విఆర్ ని మరొక్కసారి ఎమ్మెల్యే గా గెలిపించుకుని మన రాష్ట్రాన్ని,మన గుంతకల్లు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించు కుందామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు సోషల్ మీడియా పట్టణ అధ్యక్షుడు మద్దికేర ప్రతాప్, ఉపాధ్యక్షులు స్టీవెన్ శ్యామ్, షేక్ శర్మాస్, ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, రవి అగసనూరు, కే.ప్రదీప్ కార్యదర్శులు నరేష్ కుమార్, దిలీప్ కుమార్, జావిద్,శీను, కార్యనిర్వాహక సభ్యులు దివాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# కూటమినాయకులకు ఆహ్వానం నిల్.

**వైసీపీ నాయకులకు ఆహ్వానం ఫుల్.**

**ఇది అనంతగిరి మండల ఉద్యోగుల తీరు.**



**అనంతగిరి జూన్.27 ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్** .అల్లూరి సీతారామరాజు జిల్లా.అనంతగిరి మండలంలో మండల పరిషత్.పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ. విద్యా. వైద్య.వ్యవసాయ పశుసంవర్ధక. అంగన్వాడి మొదలగు తదితర శాఖల అధికారులు. నేటికీ వై.సి.పి పార్టీ మత్తులో జోగుతూ ఉద్యోగాలు చేసుకుపోతున్నారు తప్ప 2025.సంవత్సరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలో ఉన్న సంగతి స్థానిక ఉద్యోగులు.అధికారులు మర్చిపోయినట్లుగా ఉన్నారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు ప్రజలకు తెలియపరచడం లేదు. పథకాలు యొక్క విలువలు వివరించిన దాఖలు లేవు. అభివృద్ధి నిర్మాణపు పనులు శాఖల వారీగా ఎక్కడ ఏమి జరుగుతున్నాయో తెలియదు. స్థానికంగా అధికారులు అందుబాటులో ఉండరు. వివరాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన సమాధానం చెప్పే అధికారి అందుబాటులో ఉండరు. అధికారిక సమావేశాలు గానిఅనధికారి సమావేశాలుగాని ఉన్న కూటమి నాయకులకు సమాచారంనిల్. వైసీపీ నాయకులకు సమాచారంఫుల్ అని ఆరోపణలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. ఏదేమైనాప్పటికీ అనంతగిరి మండలంలో వైసిపి పాలన నడుస్తుంది. కూటమినాయకులు వివిధ సమస్యలపై ఫిర్యాదులు. దరఖాస్తులు చేసిన అధికారులు పట్టించుకోకుండా ఫిర్యాదులను బుట్ట దాకాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అరకునియోజకవర్గ నాయకులు ఇన్చార్జి దొర. రాష్ట్ర జిసిసి చైర్మన్ శ్రావణ్ కుమార్ లు అనంతగిరి మండల అధికారుల పనితీరుపై దృష్టి సారించవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు.

# తెగిపడుతున్న విద్యుత్ వైర్లు ను మార్చి కాలనీ ప్రజల ప్రాణాలు కాపాడండి



**గుంతకల్లు జూన్ 27 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు పట్టణం లోని సిఐటియు కాలనీ నందు తెగిపడిపోతున్న విద్యుత్ కేబుల్ వైరును మార్చి కాలనీ ప్రజల ప్రాణాలు కాపాడాలని శుక్రవారం గుంతకల్లు ఆలూరు రోడ్ నందు ఉన్న విద్యుత్ శాఖ ఏడిఈ నాగేంద్ర కి సిఐటియు కాలనీ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో సిఐటియు కాలనీ ఎర్పడి దాదాపుగా 25 సంవత్సరాలు అయ్యింది అప్పుడు ఏర్పాటు చేసిన విద్యుత్ కేబుల్ వైర్లు నిరంతరం తెగి కింద పడిపోతున్నాయి దీనివలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు వాటిస్థానం కొత్త వెర్లు ఏర్పాట చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని, ఈ ప్రాంతంలో నిరంతరం విద్యుత్ కోతలు విధిస్తున్నారు, ఇంకొక ట్రాన్స్ పారం ఏర్పాటు చేయా లని, కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల స్థానంలో అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇవ్వండం, ధర్నలు చేయడం జరిగింది అయిన ఇప్పుటి వరకు ఈ విద్యుత్ సమస్యలు పరిష్కరంకాంలేదు కావునా ఇప్పుటికీ పై అధికారుల వారు మా కాలనీలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో కాలనీ ప్రజలంద రినీ కలుపుకొని పెద్ద ఎత్తున విద్యుత్ ఆఫీసు ముందు ఉద్యమాలు చేపడతామ న్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్లా. కాలనీ కమిటీ నాయకులు రామయ్య, రవి, షబ్బీర్, నాగరాజు, సమీర్, సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపూరుపాలెం కాలువ అభివృద్ధికి 2 కోట్లు జెట్టి నిర్మాణంపై కలెక్టర్ వెల్లడి



**బాపట్ల తేది 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఈపూరుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ అభివృద్ధికి రూ.2 కోట్లు మంజూరు చేసినట్టు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. శుక్రవారం ఆయన కాలువ ప్రాంతాన్ని పరిశీలించారు. సి మౌత్ వద్ద డ్రెజింగ్, జెట్టి నిర్మాణం చేపడతామని, మత్స్యకారుల ప్రయోజనార్థం ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని చెప్పారు. వివాదాస్పద భూమిపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అభివృద్ధి పనులు ఆరు నెలల్లో పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## నడిరోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు

**అర్బన్ సీఐ రాజగోపాల్**



**బద్వేల్ జూన్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** శుక్రవారం సాయంత్రం బద్వేల్ పట్టణంలోని పలు ప్రధాన రహదారులలో అర్బన్ సీఐ రాజగోపాల్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించారు, నడిరోడ్డుపై వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి పాల్పడిన వాహనదారులకు జరిమానా విధించారు, వాహనదారులు పోలీస్ నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు, వాహనాలకు సంబంధించిన రికార్డును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని వాహనదారులకు తెలిపారు, ఈ వాహనాల తనిఖీలలో పోలీస్ సిబ్బంది చెన్నారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటసుబ్బయ్య డ్రైవర్ సుధాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన రఘు ప్రసాద్ కుటుంబానికి 32500 రూపాయలు సహాయం

**వైయస్సార్ పార్టీ వాలంటరీ జిల్లా అధ్యక్షులు, ఆర్ హనుమంతు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం శభాష్ పురం గ్రామపంచాయతీ గుడిసె గుపట్టాల గ్రామమునందు గుండెపోటుతో మరణించిన రఘు ప్రసాద్ కుటుంబానికి 32500 రూపాయలువైయస్సార్ పార్టీ వాలంటరీ జిల్లా అధ్యక్షులు ఆర్ హనుమంతు చేతుల మీద అందజేయగా వారి కుటుంబానికి ఎల్లవేళలా సాయం సహకారాలు అందజేస్తానని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగినది ఈ కార్యక్రమంలోఆర్ జయరాముడు జి లక్ష్మన్న జి నరసింహయ్య సర్పంచ్ సలహాదారుడుజి రవికుమార్ జి రంగస్వామి జి రాజశేఖర్ జంగాల రామాంజనేయులు జంగాల రామచంద్ర ఆర్ రంగస్వామి పాలసోని శ్రీనివాసులు, బి తిమ్మరాజు కట్టబడి భాస్కర్ బుసక సోమశేఖర్ కృష్ణమూర్తి జంగాల సురేష్ పాల్గొనడం జరిగినది

## బాపట్ల కలెక్టరేట్‌లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణానికి స్థల పరిశీలన



**బాపట్ల జూన్ 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల కలెక్టరేట్ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ భవనాల నిర్మాణానికి స్థలాన్ని శుక్రవారం బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్‌సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, ఈ కార్యాలయ ప్రాంగణంలో స్కిల్ డెవలప్మెంట్ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం, కౌన్సిలింగ్ కేంద్రం, తరువాతి దశలో శిక్షణ కేంద్రం, ఎంఎస్ఎంఈ రుణాలపై సాయం చేయు కమిటీ కార్యాలయాలతో కూడిన భవన సముదాయం ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇందుకోసం తగిన స్థలాన్ని గుర్తించేందుకు కలెక్టర్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో చర్చించారు.

## ఎన్ఆర్ఐ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవికుమార్ ను కలిసిన మనోహర్ చౌదరి



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఎన్ఆర్ఐ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవికుమార్ ను శుక్రవారం విజయవాడలోనే ఎన్ .ఆర్. ఐ కార్యాలయం లో రాతన గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టిడిపి రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. మనోహర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్, టిడిపి రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.మనోహర్ చౌదరి మాట్లాడుతూ వేమూరి రవికుమార్ శుక్రవారం ఎన్ఆర్ఐ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ముందుగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డి మానవత్వం బాధ్యత గురించి జనసేన నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉంది.

జగన్మోహన్ రెడ్డి విమర్శించే స్థాయి జనసేన నాయకులకు లేదు. విలేకరుల సమావేశంలో

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం అనుబంధ విభాగాల అధ్యక్షులు.



**గుంతకల్లు జూన్ 27 (ప్రజాజ్యోతి):** శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు వై వెంకట్రాంరెడ్డి క్యాంప్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గం అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి వంశీ యాదవ్,యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ భాసీద్, ఎస్టీ సెల్ గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు సుగాలి వెంకటేష్ నాయక్,గుంతకల్లు పట్టణ జనరల్ సెక్రెటరీ పరుశురామ్ మాట్లాడుతూ... రెండు రోజుల కింద గుంతకల్లు జనసేన పార్టీ సమన్వయ బాదుడు వాసగిరి మణికంఠ మరియు జనసేన నాయకులు పత్రికా విలేకరు సమావేశంలో మా నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడుతూ మానవత్వం లేదు బాధ్యత లేదు జగన్ ది అంతా రాజకీయ ఉన్మాదమే అంటూ జగన్ లో క్రూరత్వం తప్ప మానవత్వం లేదు అంటూ అనేక మాటలు మాట్లాడడం జరిగింది.దీనికి స్పందిస్తూ ముందు మానవత్వం గురించి మాట్లాడే అర్హత జనసేన పార్టీ నాయకులకు లేదని మానవ త్వం అంటే జగన్ జగన్ అంటే మానవత్వం ఈ దేశ చరిత్రలో రాష్ట్రంలో ఉన్న ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా శ్రేయస్స భావించి ఒక్కసారి మాట ఇస్తే మాట తప్పకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందిం చిన గొప్ప మహానేత మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా పొందిలిలో జరిగినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సింగయ్య మరణం మాకు చాలా బాధ అనిపించినీ సింగయ్య మరణాన్ని కూటమి నాయకుల ఆసరాగా తీసుకొని ఆంధ్రప్రదేశ్లో వైయస్ జగన్మోహ న్ రెడ్డి పైన ప్రజా ఆదరణ పెరిగిపోతున్న సందర్భంలో ఎలాగైనా జగన్మోహన్ రెడ్డిని ఇరుకున పాడేసి యాత్రలు ర్యాలీలు సభలు నిర్వహించ కుండా చేయాలనేటువంటి ఉద్దేశంతో కూటీమి నాయకు లు అందరూ కలిసి జగన్మోహ న్ రెడ్డి పైన నిందలు వేయడం సరైనటువంటి పద్ధతి కాదు అన్నారు.జగన్మోహన్ రెడ్డి పొదిలి పర్యటనలో ప్రమాదశా త్తు టాటా సఫారీ (%ూా26జు౦% 0001) అనేటువంటి వాహనం తగిలి మరణించడం జరిగింద ని ఆ వాహనం జగన్మోహన్ రెడ్డి కాన్వయలో భాగం కాదని సాక్షాత్తుగా ఎస్పీ సతీష్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి చెప్పడం జరిగింది. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం విశాఖపట్నంలో నిర్వహించినటువంటి యోగాంధ్ర కార్యక్రమంలో 300 కోట్ల రూపాయలు ప్రజాధనా న్ని గిన్నిస్ బుక్ రికార్డు పేరుతో వృధా చేశారని సోషల్ మీడియాలో టీవీ ఛానల్ లో ప్రచారం జరగడంతో ఎలాగైనా యోగేంద్ర అంశాన్ని డైవర్ట్ చేయాలనేటువంటి ఉద్దేశంతో కూటమి నాయకులు చేసినటు వంటి కుట్రలో భాగమేనని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి గతంలో రాప్తాడు నియోజకవర్గం లో పర్యటించి నప్పుడు వేలాదిమంది కార్యకర్తలు ప్రజలు రాప్తాడుకు వచ్చిన సందర్భంలో జగన్మోహ న్ రెడ్డి కీ భద్రత లోపం కారణం గా హెలికాప్టర్ దెబ్బతిన్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు.అదేవిధంగా గుంటూరు మిర్చి యార్డ్ లో మిర్చి రైతుల సమస్యల పైన వెళ్ళినప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డికి సైనికుల్లా నిలిచారు అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రజా ఆదరణ పొందిన నాయకుడిగా ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిల్చున్నా రని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జెడ్ ప్లస్ కేటగిరి గతంలో ఉన్నప్పటికీ దాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించిందన్నారు. జగన్మోహ న్ రెడ్డి విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ కు వచ్చిన బెంగళూరు ఎయిర్ పోర్టుకు వచ్చిన రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి వెళ్లిన రాష్ట్రంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలను కలవడానికి వెళ్ళినప్పుడు గాని వివాహాల కు పరామర్శలకు వెళ్ళినప్పు డు జగన్మోహన్ రెడ్డి వెంట వేలాదిగా లక్షలాదిగా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలు యువత విద్యార్థు లు యువకులు రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా భారీ స్థాయిలో వస్తున్న విషయం కూటమి ప్రభుత్వం జీర్ణించుకోలేక జగన్మోహన్ రెడ్డి ని ఎలాగైనా ఈ సభలను ఈ కార్యక్రమా లను ఈ పరామర్శలకు వెళ్లకుండా అడ్డుకోవాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం భద్రత కల్పించలేదని అన్నారు. జెడ్ ప్లస్ సెక్యూరిటీ కల్పించిన రోప్ ప్రొటెక్షన్ కల్పించిన ఇలాంటి సంఘటనలు జరిగేవి కాదన్నారు.జగన్మోహన్ రెడ్డి పైన కావాలనే ఉద్దేశపూర్వకం గానే కేసులు పెట్టడం జరుగు తుందన్నారు.గత కొన్ని రోజుల క్రితం శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపు రం టిడిపి ఎమ్మెల్యే కార్ ఢీకొని అంగాధర్ రావు అనేటు వంటి వృద్ధుడు మరణించిన పుడు మీరు ఏ విధంగా చర్యలు తీసుకున్నారు అతని ఏ కారుని సీట్ చేశారు అని చెప్పేసి కూటమి నాయకులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. జనసేన పార్టీకి సంబంధించిన టువంటి చిత్తూరు జిల్లాలో బ్యానర్ కడుతూ ముగ్గురు జనసేన యువకులు మృతి చెందారు జగిత్యాల లో పవన్ కళ్యాణ్ కాన్వాయ్ ఢీకొని ఒక యువకుడు మరణించడం జరిగింది అంతే ఎందుకు జనవరి నెలలో జరిగినటు వంటి గేమ్స్ చేంజెర్ సినిమా ప్రీ రిలీజ్ వెంటుకు వెళ్లి వస్తున్న టువంటి జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు కాకినాడ జిల్లాకు చెందినటు వంటి చరణ్ మణికంఠ ప్రమాదానికి గురై చనిపోయా రు.కాకినాడ జేఎన్టీయూ గ్రౌండ్లో సీమాంధ్ర ఆత్మగౌరవ సభ పేరుతో పవన్ కళ్యాణ్ నిర్వహించినటువంటి సభలో తొక్కిసలాటలో వెంకటరమణా అనేటువంటి జనసైనికుడు మరణించడం జరిగింది అన్నారు.చంద్రబాబు గోదావరి పుష్కరాల్లో పాల్గొన్నప్పుడు 23 మంది చనిపోవడం జరిగింది కందుకూరిలో 8 మంది చనిపోవడం జరిగింది గుంటూరు చీరల పంపిణీ కార్యక్రమంలో ముగ్గురు మహిళలు చనిపోవడం జరిగింది. 2025 26 చంద్రబాబునాయుడు కాన్వెంట్ ఢీకొని మంగమ్మ ప్రభుత్వ ఉద్యోగి నాగేంద్ర వరప్రసాద్ మరణించడం జరిగింది. విశాఖ సింహాచలం అప్పన్న గుడిలో గోడకూలి 6 మంది భక్తులు మరణించడం జరిగింది.తిరుపతిలో వైకుంఠ ద్వారం టికెట్లు జారీ చేసేటప్పు డు 6 మంది భక్తులు మరణించడం జరిగింది.వీరి మరణానికి ఏ రోజైనా చంద్రబాబు నాయుడు గానీ పవన్ కళ్యాణ్ గానీ కూటమి నాయకులు గాని వారి ఇంటికి వెళ్లి పరామర్శలు చేసి ఆర్థిక సహాయం అందించారా అని ప్రశ్నించారు. మరి వీరి పైన ఎందుకు కేసులు నమోదు యొక్క కారణం ఎందుకు సీజ్ చేయలేదు అని చెప్పేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించారు. ప్రశ్నించడానికి పార్టీ పెట్టిన అని చెప్పినటువంటి పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రంలో మహిళల పైన విద్యార్థినిలు పైన యువతులు పైన అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నప్పుడు ఎందుకు ప్రశ్నించడం లేదని ప్రశ్నించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి రాజ్యాంగం పేరుతో రాష్ట్రంలో కక్ష సాధింపు దూరంలతో అనేకమందిని పొట్టు పెట్టుకు నేది కూడా ప్రభుత్వం కాదని మరి ఎందుకు ప్రశ్నించడం లేదని తెలిపారు. వీటన్నిటికీ పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని కోరారు. పవన్ కళ్యాణ్ లాగా జాతరలో పూనుకం వచ్చిన వారిలాగా మైకముందు నిలబడి ఇష్టా నుసారంగా చెప్పులు చూపించి హాకీ స్టిక్కుల రాడ్ల రాళ్ల రండిరా డాష్ డాష్ అంటూ ఈరోజు కూడా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ విధంగా మాట్లాడలేదు అన్నారు.గుంతకల్లు జనసేన బాదుడు మణికంఠ మీరు జగన్మోహన్ రెడ్డి పైన మాట్లాడేంత స్థాయి మీది కాదని గుర్తుంచుకోవాల న్నారు.ఎందుకంటే గుంతకల్లు నియోజకవర్గం లో ఉన్నటు వంటి జనసైనికులు మిమ్మల్ని జనసేన బాధ్యులు అని చెప్పేసి ఎవరు అనుకోవడం లేదు మీ స్థాయి జగన్మోహన్ రెడ్డి ని విమర్శించే అంత స్థాయి మీది కాదు జగన్మోహన్ రెడ్డి ని విమర్శించేముందు మీ అర్హత ఏమిటంటే ఒక్కసారి గుర్తు చేసుకొని మాట్లాడాలని చెప్పేసి అన్నారు.మీరు మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి కి ఏమాత్రం సరిపోరని చెప్పే చెప్పారు. ఇప్పటికే మీ మీద గుంతకల్లు పట్టణంలో ఉన్నటువంటి సీనియర్ నాయకులు అనేకమంది మీరు వారి గుర్తించడం లేదని చెప్పేసి జనసేన పార్టీని నిర్వీరం చేస్తున్నారని చెప్పేసి ఆవుడా చైర్మన్ వరుణ్ కి రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదులు చేశారు వాటిని మళ్లించడానికి మీరు మా జగన్ మోహన్ రెడ్డి పైన ప్రెస్ మీట్ పెట్టి విమర్శలు చేయడం తగదన్నారు.ముందు మీరు మీ జనసేన నాయకులు అందరిని సమన్వయం చేసు కోండి ఆ తర్వాత మా జగన్మోహన్ రెడ్డి పైన మాట్లాడదాం అన్నారు. గుంతకల్లు పట్టణంలో 37 వార్డులో మీరు ఎక్కడి నుంచైనా పోటీ చేయండి వార్డ్ మెంబర్ గా మా పార్టి మున్సిపాలివింగ్ జనరల్ సెక్రెటరీ పరుశురాముడు మీకు పోటీగా నిలబడతారు అది ఇండిపెండెంట్ అయినా పార్టీ పరంగా అయినా వారి పైన గెలిచి చూపించండి అని చెప్పి సవాల్ విసిరారు. జగన్మోహన్ రెడ్డి మానవత్వం పైన జగన్మోహన్ రెడ్డి ప్రజలు చేసినటువంటి సేవలు పైన జగన్మోహన్ రెడ్డి అందించి నటువంటి పాలన పైన జగన్మోహన్ రెడ్డి చేసిన టువంటి అభివృద్ధి పైన గుంతకల్లు నియోజకవర్గం లో ఎక్కడైనా గుంతకల్లు అజంత సర్కిల్ అయినా గుత్తి గాంధీ సర్కిల్ అయినా పామిడి వైఎస్ఆర్ సర్కిల్ అయినా చర్చకు మేము సిద్ధమని చెప్పేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు సవాలు విసిరారు. కసాపురం గుడిలో జనసేన బాధ్యుడు మణికంఠ విఐపి తరహాలో గుడిలో రూల్స్ ను ధిక్కరించి తనకు వేద పండి తులతో మంత్రాలతో సకల మర్యాదలు చేయించుకోవడం సిగ్గుచేటు అన్నారు.కసాపురం ఆలయంలో ఒక ఆనవాయితీ ఉందని ఎవరైనా ఎమ్మెల్యే గానీ ఎంపీ గాని లేదా ఎవరైనా ప్రముఖులు సినీ తారలు గానీ మంత్రులు గాని వచ్చిన సందర్భంలో చేయాల్సినటు వంటి పద్ధతులను మరిచి ఇలాంటి వారికి ఇలాంటి పద్ధతిలో చేయడం ఒకసారి ఆలోచించాలని కోరారు. ఇప్పటికైనా ప్రెస్ మీట్లను పెట్టేటప్పుడు గానీ బహిరంగ సభల్లో మాట్లాడేటప్పుడు గానీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే రాబోవు రోజుల్లో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, పట్టణ కార్యదర్శి శివకుమార్, వాలంటీర్ విభాగం నియోజవ ర్గం అధ్యక్షుడు పవన్, ఐటి వింగ్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి, పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు రామ్మోహన్, ఎస్సీ సెల్ పట్టణ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు మనోజ్ కుమార్, కార్యదర్శి రాఖీ, వైయస్సార్ ఎస్ యు పట్టణ అధ్యక్షుడు మణికంఠ, ఐ టివి పట్టణ అధ్యక్షుడు దాదా ఖలందర్, బూత్ వింగ్ జనరల్ సెక్రెటరీ సంజీవ్ కుమార్, 6వ వార్డ్ ఇంచార్జ్ దర్గా నాయుడు, నాలుగవ వార్డు నాయకులు కే.మస్తాన్, అనుబంధ విభాగాల నాయకులు రాము, కొండపల్లి శివకుమార్, కిషోర్ యాదవ్,పవన్ నాయుడు, కేదార్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## 29 నుండి రాంపల్లి లో కాశిరెడ్డి నాయన 20వ వార్షిక వేడుకలు




**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం పరిధిలోని రాంపల్లి గ్రామంలో ఈనెల 29 నుండి కాశిరెడ్డి నాయన 20వ వార్షిక ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నట్లు నిర్వహాకులు మంగళవారము విలేకరులకు తెలిపారు. 29న ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ, శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి పూజ, శ్రీ దత్తాత్రేయ స్వామి పూజ, శ్రీ అన్నపూర్ణేశ్వరి పూజ శ్రీ కాశి నాయన స్వామి పంచామృతాభిషేకం జరుగుచున్నట్లు వారు తెలిపారు. మరియు ఉదయము 9 గంటలకు శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణము జరుగుతున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నము సాయంత్రము వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు వారు. కాశిరెడ్డి నాయనా ఆరాధనకు 400 కేజీల లడ్డను రాంపల్లి పగడిరాయి సుంకన్న కుమారుడు చిన్న లాలప్ప ( హైదరాబాద్) ఇచ్చినట్లు వారు తెలిపారు. అదేవిదంగా 122 గోమాతలను కర్నూలు జిల్లా గోనెగుండ్ల మండలం చిన్న మారేడు గ్రామానికి చెందిన పెద్ద నాగన్న కాశిరెడ్డి ఆశ్రమానికి గోవులను ఇచ్చినట్లు వారు తెలిపారు. రాత్రి 8 గంటలకు డోన్ రవితేజ టీం డి స్టూడియో ఈవెంట్స్ వారిచే డాన్స్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. పై పూజ కార్యక్రమాలకు హాజరై స్వామి వారి ఆశీర్వాదాలు పొందాలని వారు కోరారు.

## రాంపల్లి కొండపైన వెలసిన శ్రీ కాశిరెడ్డి నాయన 20వ ఆరాధన సందర్భంగా ఆటో సంఘం వారిచే ఉచితంగా ఆటోలు నడపబడును



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం రాంపల్లి శ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన జూన్ 29 30 రాంపల్లి కొండపైన 20వ ఆరాధన సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చేయుచున్న భక్తులకు పెండికల్ ఆర్ఎస్ నుంచి ముక్కెళ్ల మారెళ్ళ పెండేకల్ పెండేకల్ ఆర్ఎస్.ఇంద్రంపల్లి రామకొండ రాంపల్లి రామలింగపల్లి ఆటో వారిచే ఉచిత ఆటో సౌకర్యం కలదు.. మన కాశీనాయన ఆశ్రమంలో ఎటువంటి వారి కైనా. అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పది. కోటి విద్యలున్న కూటికే కదా పుట్టింది మనం కాబట్టి మన శ్రీ కాశి నాయన గారి.29 ఆరాధనకు రండి రారండి సూక్ష్మంలో మోక్షం పొందండి

## ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే కఠిన చర్యలు

డి.టి.ఓ హెచ్చరిక




**బాపట్ల జూన్ 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** వేసవి శలవులు ముగియడంతో పాఠశాలలు కళాశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో, అన్ని స్కూల్ బస్సులు తప్పనిసరిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని జిల్లా రవాణా అధికారి టి. కె. పరంధామ రెడ్డి సూచించారు. ఫిట్నెస్ లేకుండా బస్సులు నడిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్కూల్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. తగిన లైసెన్సు, ఆరోగ్య పరీక్షలు పూర్తి చేసిన డ్రైవర్లకే వాహనాలు నడిపించాలన్నారు. మద్యం సేవించి లేదా సెల్ఫోన్ వాడుతూ వాహనం నడిపే వారు గట్టిగా శిక్షించబడతారని స్పష్టం చేశారు.

## భారీ పోలీస్ బందోబస్తు మధ్య వైసీపీ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని కూల్చివేసిన రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు




**బద్వేల్ జూన్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మండల పరిధిలోని బయనపల్లి గ్రామంలో వైసీపీ యువ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఇంటిని చెరువు పరంబోకు స్థలంలో ఉందంటూ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య శుక్రవారం అర్ధరాత్రి ఇంటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఈ స్థలం 50 60 సంవత్సరముల నుండి మా కుటుంబ పరిధిలోనే ఉందన్నారు, ఈ స్థలంలో ఎప్పటినుంచో మేము కొట్టాలు, గడ్డివాములు వేసుకొని ఉండి అనంతరం 9 సంవత్సరాల క్రితం రేకుల ఇంటిని నిర్మించుకున్నామన్నారు. మాకు ముందస్తు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇలా కూల్చివేయడం చాలా దారుణమన్నారు, రెడ్ బుక్ రాజ్యాంగం పక్కనపెట్టి అంబేద్కర్ రాజ్యాంగం అమలు చేయాలన్నారు, టిడిపి నాయకులు ఇలాంటి రాజకీయ కక్ష సాధింపులు మానుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# హత్యాయత్నం కేసులో 6 గురు నిందితులకు 7 ఏళ్ల జైలు శిక్ష

పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ



**బాపట్ల జూన్ 27 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 2020లో జరిగిన హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు ఒక్కొక్కరికి ఏడేళ్ల కారాగార శిక్ష, 17 వేల రూపాయలు జరిమానా విధిస్తూ అద్దంకి అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి డి. నాగ వెంకటలక్ష్మి తీర్పు వెలువరించారు. కొమ్మాలపాడు కృష్ణయ్య అతని బాబాయ్ వీరాస్వామి లపై పాత కక్షల నేపథ్యంలో ఎన్.ఎస్.పి కెనాల్ వద్ద సంతమాగులూరు మండలం కుందుర్తి గ్రామానికి చెందిన జడ వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, వెంకట్రావు, శ్రీనివాసరావు, గోపి, వినుకొండ మండలం నాగులవరం గ్రామంకు చెందిన కొనికి యోగయ్య లు కత్తులు, గొడ్డళ్లతో దాడి చేసినారు. అప్పటి సంతమాగులూరు ఎస్ఐ జి.శివన్నారాయణ కేసు నమోదు చేసి ముద్దులను అరెస్ట్ చేసి చార్జీటు దాఖలు చేసినారు. అద్దంకి అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో కేసు విచారణకు రాగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో సంతమాగులూరు ఎస్సై ఎం.పట్టాభిరామయ్య కోర్ట్ కానిస్టేబుళ్లు సాక్షులు నిర్భయంగా సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి సరైన సాక్ష్యాధారాలతో నేరం రుజువు చేయడంతో హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందితులకు ఒక్కొక్కరికి ఏడేళ్ల కారాగార శిక్ష, 17 వేల రూపాయలు జరిమానా పిలుస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. సమర్థవంతంగా కేసు దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్ష పడే విధంగా కేసు విచారణను సమర్థంగా పర్యవేక్షించిన ఎస్ఐ ఎం. పట్టాభిరామయ్య, కోర్ట్ కానిస్టేబుళు కె. వెంకటేష్, పి. కృష్ణలతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. వీరనారాయణ లను ఎస్పీ ప్రశంసించారు. న్యాయస్థానంలో నిందితులకు శిక్ష పడటం బాధితులకు న్యాయం చేసినట్లు అని ఎస్పీ పేర్కొన్నారు.

# డి- పట్టా అసైన్డ్ ఇనాం రైతులు

తాసిల్దాను సంప్రదించండి

**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 27-06-2025**,వెల్దుర్తి మండల రైతులు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకానికి (ఏడాదికి రూ.20,000) సంబంధించి 90 శాతం ఈకేవైసీ పూర్తయిందని అధికారులు ప్రకటించారు. భూమి లేని ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు లబ్ధి పొందాలంటే కౌలు గుర్తింపు కార్డు పొందాలని, ఇ-పంటలో నమోదవ్వాలని సూచించారు. సొంత భూమి కలిగిన డి-పట్టాదారులు, అసైన్డ్, ఇనాం భూములు కలిగిన రైతులకూ ఈ స్కీమ్ వర్తిస్తుందని, వారు రెవెన్యూ అధికారిని సంప్రదించాలని సూచించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com